ప్రభాత
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 02
పేజీలు : 8
వెల : 4
శుక్రవారం, 14-07-2023

**విలేకర్లు కావలెను**

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

9391 544 889 call me



## ఒక్క రోజులోనే 30 ఎకరాల్లో పిచికారీ చేసే
# క్రిషి 2.0
## రైతులకు ఎంతో ఉపయోగం డ్రోగో డ్రోన్స్ సరికొత్త ఆవిష్కరణ

2 లో

# ఉచిత విద్యుత్ పేటెంట్ మాదే
### బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

**జయభేరి, హైదరాబాద్ :**

ఉచిత విద్యుత్ పై బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య వార్ నడుస్తోంది. కాంగ్రెస్ కు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్ ఉచిత విద్యుత్ పై రేవంత్ వ్యాఖ్యలు వక్రీకరించి రాద్ధాంతం చేస్తుందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. తెలంగాణలో ఉచిత విద్యుత్ పై మాటల యుద్ధం జరుగుతోంది. అయితే ఉచిత విద్యుత్ స్టార్ట్ చేసిందే కాంగ్రెస్ అంటున్నారు ఆ పార్టీ నేతలు. తెలంగాణలో కాంగ్రెస్ జోరు పెరుగుతున్న వేళ బీఆర్ఎస్ పవర్ రాజకీయం మొదలు పెట్టిందని ఆ పార్టీలు నేతలు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి,






కాంగ్రెస్ కు ఉచిత విద్యుత్ రద్దు అంటుందంటూ బీఆర్ఎస్ ఆగమాగం చేస్తుందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదలైన ఉచిత విద్యుత్ నే కేసీఆర్ కొనసాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రారంభించిన ఉచిత విద్యుత్ ను తన పథకాల లాగా రద్దు చేసే ధైర్యం చేయలేకపోయారంటున్నారు. ఉచిత విద్యుత్ విషయంగా బీఆర్ఎస్ అవసర రాద్ధాంం చేస్తుందని కాంగ్రెస్ నేతలు బదులిస్తున్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల అనంతరం తెలంగాణ కాంగ్రెస్ లో జోష్ పెరిగింది. పార్టీలోకి ఇతర పార్టీల నేతలు క్యూకట్టారు. తెలంగాణలో కాంగ్రెస్ జోరుకు అడ్డుకట్టవేసేందుకు బీఆర్ఎస్ ఉచిత విద్యుత్ పై రాద్ధాంతం చేస్తుందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. రేవంత్ రెడ్డి అమెరికాలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి... కట్ పేస్ట్ నైపుణ్యంతో ఒక వీడియో బయటకు తీసుకొచ్చారని మండిపడుతోంది. రైతులకు ఉచిత విద్యుత్ కు కాంగ్రెస్ వ్యతిరేకమనే ప్రచారం తెర మీదకు తెచ్చి.. పార్టీ నేతలంతా రోడ్డు మీదకు రావాలని బీఆర్ఎస్ పిలుపునిచ్చిందన్నారు. కాంగ్రెస్ కు ప్రజల్లో మద్దతు పెరుగుతున్న వేళ రాజకీయంగా అడ్డుకునేందుకు బీఆర్ఎస్ ఇలా అసత్యాలు ప్రచారం ప్రారంభించిందని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ముఖ్య నేతలు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మధుయాష్కీ గౌడ్, పొన్నం ప్రభాకర్ లాంటి వారు బీఆర్ఎస్ నేతలకు కౌంటర్ ఇచ్చారు. 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చినట్లు రుజువుచేస్తే తన ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని ఎంపీ కోమటిరెడ్డి సవాల్ చేశారు.

**2004 ఎన్నికల సమయంలో**

ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ప్రారంభించిందే కాంగ్రెస్ అని పార్టీ నేతలు తెలిపారు. 2004 ఎన్నికల సమయంలో అప్పటి సీఎం చంద్రబాబు ఉచిత విద్యుత్ సాధ్యం కాదని, అదే చేస్తే రైతులు కరెంట్ తీగల

మిగతా 2 లో




## పేపర్ లీక్ కేసులో మరో ఐదుగురి అరెస్ట్.. 84కు చేరిన నిందితులు

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్ కేసులో మరో ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. కమిషన్ కార్యదర్శి వద్ద పిఏగా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి పేపర్లను లీక్ చేయడంతో సిట్ దర్యాప్తు ప్రారంభించింది. ఈ కేసులో ఇప్పటి వరకు 83మందిని అరెస్ట్ చేశారు.

2 లో

# 156 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

**జయభేరి, హైదరాబాద్ :**


తెలంగాణలో ఉద్యోగాల భర్తీ పక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే పబ్లిక్ సర్వీస్ కమిషన్... పరీక్షలు నిర్వహిస్తుండగా... ఇతర శాఖలు కూడా నోటిఫికేషన్లు జారీ చేస్తున్నాయి. తాజాగా తెలంగాణ వైద్యారోగ్య శాఖ, ఆయూష్ విభాగం నుంచి ఉద్యోగ ప్రకటన విడుదలైంది. ఇందులో భాగంగా... 156 వైద్యుల పోస్టులను భర్తీ చేయనున్నారు.

**ముఖ్య వివరాలు:**

మొత్తం ఉద్యోగాలు - 156, విభాగాల వారీగా ఆయుర్వేదం 54, హోమియో 33, యునాని 69. అర్హతలు పోస్టులను అనుసరించి అర్హతలు ఉండాలి. జీతం 54 వేల నుంచి లక్షకు పైగా, దరఖాస్తు విధానం ఆన్ లైన్


రుసుం రూ. 500. దరఖాస్తులు ప్రారంభం ఆగస్టు, 7,2023. దరఖాస్తులకు తుది గడువు ఆగస్టు 22, 2023. అధికారిక వెబ్ సైట్ mhsrb.telangana.gov.in

మరోవైపు డిగ్రీ కాలేజీల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పోస్టుల భర్తీకి ఉత్తర్వులు జారీ చేసింది తెలంగాణ సర్కార్. మొత్తం 2,858 పోస్టుల భర్తీకి తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నోటిఫికేషన్ లో కాంట్రాక్ట్ పద్ధతిన 527 మందిని లెక్చరర్లను, 341 మందిని ఔట్ సోర్సింగ్ పద్ధతిలో, 50 మందిని టీఎస్‌కేసీ మెంటర్లను, 1940 గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ పోస్టుల కాలపరిమితి 2024 మార్చి 31తో ముగియనుంది. లెక్చరర్లు పోస్టులు 527, టీఎస్‌కేసీ ఫుల్ టైమ్ మెంటర్లు 50, గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులు 1940, సీనియర్ అసిస్టెంట్ పోస్టులు 29, డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు 31, స్టోర్ కీపర్ 40, జూనియర్ స్టెనో 01, రికార్డు అసిస్టెంట్ పోస్టులు 38, మ్యూజియం కీపర్ పోస్టులు 07, హెర్బేరియం కీపర్ పోస్టులు 30, మెకానిక్ పోస్టులు 08, ఆఫీసు సబార్డినేట్ పోస్టులు 157 భర్తీ చేయనున్నారు.




## తెలంగాణ హైకోర్టుకు తాత్కలిక సీజేగా నవీన్‌రావు
## కర్ణాటకకు కన్నెగంటి లలిత

4 లో





## మరో వివాదంలో ఎమ్మెల్యే పైలట్

4 లో

## టిఎస్‌పిఎస్సీపై బొత్స కామెంట్స్.. భగ్గుమన్న తెలంగాణ మంత్రులు

ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రుల్లో ఆగ్రహం వ్యక్తమైంది. టిఎస్‌పిఎస్సీ పరీక్షల నిర్వహణ, టీచర్ల బదిలీలపై బొత్స చేసిన వ్యాఖ్యలతో తెలంగాణ మంత్రులు మండిపడ్డారు. ఏపీ విద్యా శాఖ మంత్రి వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రుల ఆగ్రహానికి కారణమంది.




2 లో



## జల దిగ్బంధంలో దేశ రాజధాని..

5 లో

ప్రభాత jayabheridaily.com
జయభేరి

▶▶ **మొదటిపేజీ తరువాయి**

మీద బట్టలు ఆరేసుకోవాలని వ్యాఖ్యానించారు. దీనికి కౌంటర్ గా అప్పటి సీఎల్పీ నేత వైఎస్సార్ తన పాదయాత్రలో ఉచిత విద్యుత్ హామీ ఇచ్చారు. రైతులు కాంగ్రెస్ నేతగా వైఎస్సార్ ఇచ్చిన హామీని నమ్మారు. అప్పటి ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టారు. అధికారంలోకి వచ్చిన నాటి కాంగ్రెస్ ఉచిత విద్యుత్ హామీని అమలుచేసింది. అప్పటి నుంచి రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అమలు ప్రారంభం అయిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఆ తరువాత రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ కు నిర్ణయం కూడా అమలుచేశామన్నారు.

కాంగ్రెస్ రైతు పక్షపాత పార్టీ భట్టి విక్రమార్క

రైతులు, మహిళలు, యువతే లక్ష్యంగా కాంగ్రెస్ మేనిఫెస్టో సిద్ధం అవుతుందని సీఎల్పీ నేత భట్టివిక్రమార్క అన్నారు. దీనిని పసిగట్టిన బీఆర్ఎస్ ఏం చేయాలో తెలియక, అంతు చిక్కని పరిస్థితుల్లో దుష్ప్రచారాన్ని ప్రారంభించిందన్నారు. రైతులకు ఇంకా ఎంత మేలు చేయాలని నిరంతరం ఆలోచించే పార్టీ అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ సమయాన్ని తగ్గించాలనే ఆలోచన తమకు లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ కచ్చితంగా రైతు పక్షపాత పార్టీగా..అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి వారికి మేలు చేసే నిర్ణయాల దిశగానే అడుగులు వేస్తామని భట్టి స్పష్టం చేశారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ బడ్జెట్ కేటాయింపుల్లో రైతులకు రెట్టింపు కేటాయింపులు..డబుల్ ఆదాయం వచ్చేలా నిర్ణయాలు ఉంటాయని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.




## భారత్ గౌరవ్ రైలులో బుకింగ్స్ ప్రారంభం..

పర్యాటక ప్రాంతాలకు ప్రయాణికులకు తీసుకువెళ్లేందుకు ఐఆర్‌సిటిసి ప్రారంభించిన భారత్ గౌరవ్ రైలుకు ప్రయాణికుల నుంచి ఆదరణ పెరుగుతోంది. దీంతో 9వ విడత పుణ్యక్షేత్ర యాత్రను జులై 26న ప్రారంభిస్తున్నట్లు ఐఆర్‌సిటిసిప్రకటించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రయాణీకులకు దేశంలోని తూర్పు, ఉత్తర భాగంలోని పురాతన మరియు చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించడానికి ఈ పర్యాటక రైలు అవకాశాన్ని కల్పిస్తుంది.ఉత్తర భారతంలోని ముఖ్యమైన యాత్ర మరియు చారిత్రక ప్రదేశాలను కవర్ చేస్తూ ప్రయాణం సాగుతుంది. తెలంగాణ, ఏపీలోని ఏనిమిది ముఖ్యమైన స్టేషన్లలో ప్రయాణికులకు రాకపోకలు సాగించవచ్చు. టూరిస్ట్ సర్క్యూట్ రైలు తెలంగాణలోని సికింద్రాబాద్ , కాజీపేట , ఖమ్మంతో మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట్ , పెందుర్తి, విజయనగరంలో కూడా రాకపోకలు సాగించడానికి వీలు కల్పిస్తుంది. భారత గౌరవ్ రైలు పుణ్య క్షేత్ర యాత్ర 9 రోజుల వ్యవధిలో ఉత్తర భారతదేశంలోని పూరి , కోణార్క్ , గయ, వారణాసి, అయోధ్య , ప్రయాగ్‌రాజ్ వంటి స్థలాలను కవర్ చేస్తూ సాగుతుంది. సికింద్రాబాద్ నుండి ప్రారంభించే యాత్రలో మధ్యలో పలు స్టేషన్ల నుండి కూడా ప్రయాణికులు ఈ రైలు ఎక్కేందుకు వీలు కల్పించారు. ఈ రైలులో అన్ని వర్గాల ప్రయాణికులకు యాత్రలో పాల్గొనేలా కోచ్‌లను ఏర్పాటు చేశారు. 2 ఏ సీ 1 కోచ్, 3ఏసీ 3 కోచ్‌లు, స్లీపర్ 7 కోచ్‌లతో ప్రత్యేక రైలును నిర్వహిస్తున్నారు. 9వ విడత భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు పుణ్య క్షేత్ర యాత్ర, పూరికాశీఅయోధ్య జూలై 26 2023 నుండి 3 ఆగస్టు, 2023 వరకు సాగుతుంది. పుణ్య క్షేత్ర యాత్రలో భాగంగా పూరి కోణార్క్ గయ వారణాసి అయోధ్య ప్రయాగ్‌రాజ్‌ల మీదుగా తిరిగి సికింద్రాబాద్ చేరుకుంటుంది. 26 తేదీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి 12:00 గంటలకు బయలుదేరుతుంది యాత్ర మొత్తం 8 రాత్రులు, 9 రోజులు పాటు సాగుతుంది. టిక్కెట్ ధర ఒక్కొక్కరికి ధర జిఎస్టీతో కలిపి ఎకానమీ ప్రయాణానికి స్లీపర్ కోచ్‌లో రూ. 15075 ఛార్జీచేస్తారు. థర్డ్ ఏసీలో ప్రయాణానికి రూ. 23875వసూలు చేస్తారు. కంఫర్ట్ కేటగిరీలో 2 ఏసీ ప్రయాణానికి రూ. 31260 వసూలు చేస్తారు. బుకింగ్‌ల కోసం IRCTC: http://www.irctctourism.com వెబ్‌సైట్‌ని సందర్శించండి. మరింత సమాచారం కోసం హెల్ప్‌లైన్‌లు అందుబాటులో ఉంటాయి. సికింద్రాబాద్: 04027702407, 9701360701, 8287932228, 8287932229, 9110712752, 9390112760, విజయవాడ: 8287932319, తిరుపతి: 8287932313, 8287932317, విశాఖపట్నం: 8287932318, 8287932225.





## రూ. లక్ష సాయంపై కీలక అప్డేట్...
## ఈనెల 15న చెక్కుల అందజేత..!

బీసీల్లో వెనుకబడిన చేతివృత్తులు, కుల వృత్తుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక ప్రకటించిన సంగతి తెలిసిందే. లబ్ధిదారులకు డబ్బుల అందజేతకు సంబంధించి కీలక అప్డేట్ ఇచ్చింది సర్కార్. తెలంగాణలోని బీసీ చేతి, కుల వృత్తుల వారికి రూ.లక్ష ఆర్థికసాయం పథకాన్ని తెలంగాణ సర్కార్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ పూర్తికాగా.... లబ్ధిదారుల ఎంపిక పై కసరత్తు కూడా పూర్తి కావొచ్చింది. ఇప్పటికే రూ.400 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్. వీటిని బీసీ కార్పొరేషన్ ద్వారా వెచ్చించాలని ఆదేశించగా.... ఈ పథకానికి ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. అయితే లబ్ధిదారలకు చెక్కుల అందజేతకు ముహుర్తం ఫిక్స్ చేశారు. ఈ పథకానికి సంబంధించి లబ్ధిదారులకు జులై 15వ తేదీన చెక్కులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. స్థానిక ఎమ్మెల్యేల చేతుల మీదుగా వీటిని అందజేయనున్నారు. ఈ మేరకు లబ్ధిదారుల ఎంపిక కూడా ఖరారైంది. ఆ దిశగా ప్రభుత్వం కూడా ఏర్పాట్లు చేస్తోంది. తొలి విడతలో ప్రతి నియోజకవర్గంలో 50 కుటుంబాలకు ఈ సాయాన్ని అందించనున్నారు.మొత్తం 119 నియోజకవర్గాల నుంచి 5,950 మందికి తొలి విడతలో ఈ సాయం అందించనున్నారు. ఈ స్కీమ్ కు 5 లక్షలకు పైగా దరఖాస్తులు రాగా.... తొలి విడతలో మాత్రం 5950 మందికి మాత్రమే లక్ష రూపాయల సాయం అందించనున్నారు. మరికొన్ని విడతల్లో అర్హులైన వానిరి ఎంపిక చేస్తారు. ఇదే విషయంపై ప్రభుత్వం ఇప్పటికే ప్రకటన చేసింది. విడతల వారీగా ప్రతి నెల 15వ తేదీన చెక్కులను అందజేస్తామని పేర్కొంది. ప్రతి నెల 5వ తేదీలోపు కలెక్టర్లు లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వానికి పంపిస్తారు. ఇన్‌చార్జి మంత్రులు ధ్రువీకరించిన జాబితాలోని లబ్ధిదారులకు ప్రతి నెలా 15లోగా స్థానిక ఎమ్మెల్యేలు రూ.లక్ష ఆర్థికసాయం అందజేస్తారు. దరఖాస్తు ఫారంను ఏ ఆఫీసులోనూ, ఏ అధికారికి అందజేయాల్సిన అవసరం లేదు. లబ్ధిదారులు నెలరోజుల్లోగా తమకు నచ్చిన, కావాల్సిన పనిముట్లను, సామగ్రిని కొనుకోవాలని.... ఆ నిర్ణయాధికారం పూర్తిగా లబ్ధిదారులదేనని ప్రభుత్వం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. కొనుగోలు చేసిన యూనిట్ల ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

### టిఎస్‌పిఎస్సీపై బొత్స కామెంట్స్..
# భగ్గుమన్న తెలంగాణ మంత్రులు

**జయభేరి, హైదరాబాద్ :**

ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రుల్లో ఆగ్రహం వ్యక్తమైంది. టిఎస్‌పిఎస్సీ పరీక్షల నిర్వహణ, టీచర్ల బదిలీలపై బొత్స చేసిన వ్యాఖ్యలతో తెలంగాణ మంత్రులు మండిపడ్డారు. ఏపీ విద్యా శాఖ మంత్రి వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రుల ఆగ్రహానికి కారణమంది. ఆర్జీయూకేటీ ఫలితాల విడుదల సందర్భంగా మీడియా ప్రశ్నలకు సమాధానం ఇచ్చే క్రమంలో తెలంగాణ ప్రస్తావన రావడంతో బొత్స స్పందించారు. తెలంగాణలో ఏమి జరుగుతుందో రోజు చూస్తున్నామని, అక్కడి అడ్మినిస్ట్రేషన్ చూస్తున్నామని, స్కాములు బయట పడుతున్నాయని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో చూచిరాతలు, కేసులు, అరెస్టుల్లో ఎంతమంది ఇన్వాల్వ్ అవుతున్నారో చూస్తున్నామన్నారు. తెలంగాణలో కనీసం టీచర్ల బదిలీలు కూడా చేసుకోలేకపోతున్నారని, ఒక రాష్ట్రంతో ఒక రాష్ట్రానికి పోలికలేదన్నారు. ఎవరి విధానం వారిదని, వారి లైన్ వారిదన్నారు. విద్యా విధానంపై ఉమ్మడి ఏపీలో, ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఫలితాల్లో దేశం మొత్తం ఏపీ వైపు చూస్తోందన్నారు. బొత్స తాను ఉద్దేశపూర్వకంగా ఈ వ్యాఖ్యలు చేయడం లేదని పోలిక తీసుకు రావడంతోనే చెబుతున్నానని ముక్తాయించారు. ఆ తర్వాత బొత్స వ్యాఖ్యలు మీడియాలో రావడంతో తెలంగాణ మంత్రులు భగ్గుమన్నారు. మంత్రి బొత్స రాజధాని లేని రాష్ట్రంలో ఉంటూ తమను విమర్శించడం ఏమిటని తెలంగాణ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. గుర్తు తెలియని వ్యక్తి డయల్ 100కు కాల్ చేస్తేనే దర్యాప్తు చేసి అన్ని విషయాలు బయటకు తీసుకొచ్చామని, పాతాళానికి వెళ్లి దర్యాప్తులో చేశామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏపీపీఎస్సీలో ఎంత అన్యాయం జరిగిందో అందరికి తెలుసన్నారు.

డిఎస్పీలు, డిస్ట్రిక్ కలెక్టర్ల విషయంలో జరిగిన అన్యాయం వల్లే ఏపీపీఎస్సీ వద్దు మా రాష్ట్రం మాకు కావాలని పోరాడి రాష్ట్రం సాధించుకున్నామని చెప్పారు. అప్పట్లో ఆంధ్రాలో పూర్తిగా పైరవీలు, డబ్బులు, సూట్ కేసులతో నియామకాలు నడిచేవన్నారు. ఏపీపీఎస్సీ అక్రమాలకు ఎంతోమంది తెలంగాణ నిరుద్యోగులు బలైపోయారని పరీక్షల్లో మంచి మార్కులు వచ్చినా, ఇంటర్వ్యూల్లో తక్కువ మార్కులు వేసి వాళ్లకు ఉద్యోగాలు రానివ్వకుండా చేసేవారని ఆరోపించారు. ఇప్పటికీ నెల నెల హైదరాబాద్ రాకపోతే బొత్సకు గడదని శ్రీనివాస్ గౌడ్ ఎద్దేవా చేశారు. డయల్ 100కు కాల్ చేస్తేనే తాము దర్యాప్తు ప్రారంభించామని ఏపీలో ఏం జరుగుతోందని ప్రశ్నించారు.



రాజధాని లేని రాష్ట్రంలో ఉంటూ తెలంగాణ గురించి ఎందుకు మాట్లాడాలన్నారు. తెలంగాణ గురించి అనుచిత మాటలు మాట్లాడి రెచ్చగొడుతున్నారని, తెలంగాణ ప్రజలు మంచిగా బతకడమే వారికి ఇష్టం లేదన్నారు. రెచ్చగొట్టి మాట్లాడి పబ్బం గడపాలనుకుంటున్నారని శ్రీనివాస గౌడ్ మండిపడ్డారు. సీనియర్ నాయకుడిగా, బాధ్యత కలిగిన వ్యక్తిగా, ఎన్నో సార్లు మంత్రి పదవి నిర్వహించిన బొత్స అలా మాట్లాడటం తగదన్నారు. తెలంగాణ వాళ్లకు చదువు రాదన్నట్లు మాట్లాడటం ఏమిటన్నారు. తెలంగాణలో టీచర్ల బదిలీల్లో అక్రమాలు ఏమి జరగలేదన్నారు.గతంలో టీ స్టాళ్లలో డబ్బులిచ్చి బదిలీలు చేసుకోవడం అందరికి తెలుసన్నారు. తెలంగాణలో ఏమి జరుగుతోంది, ఆంధ్రాలో ఏమి జరుగుతుందో దేశం మొత్తం చూస్తోందన్నారు.

ఏపీ విషయంలో తెలంగాణ ఎప్పుడు అన్నదమ్ముల మాదిరిగానే ప్రవర్తిస్తున్నామని, బొత్స అనుభవం ఇలా ఉంటుందని అనుకోలేదన్నారు. బొత్స కుమారుడు, ఇతర బంధువులు హైదరాబాద్‌లోనే ఉంటారని, వారిని అడిగి తెలుసుకోవాలన్నారు. తెలంగాణ మీద అక్కసు బయట పెట్టుకోవడం ఏమి లేదన్నారు. బొత్స పద్ధతిగా మాట్లాడటం నేర్చుకోవాలన్నారు. మరో వైపు తెలంగాణ మంత్రి గంగుల కూడా బొత్స వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు. తెలంగాణ విద్య వ్యవస్థతో ఏపీకి పోలిక లేదన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో తప్పు జరిగితే దొంగల్ని పట్టుకున్నారన్నారు.

తెలంగాణలో పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయన్నారు. స్కామ్ బయటపెట్టింది తెలంగాణ ప్రభుత్వమే అన్నారు. ఆంధ్రాలో ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఏపీపీఎస్సీ ఉన్నపుడు కమిషన్ సభ్యుడు సీతరామరాజును పది లక్షలు లంచం తీసుకుంటుండగా సిఐడి వాళ్లు పట్టుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో బాధలు తెలంగాణ పడుతోందని, దొడ్డి దారిన తెలంగాణలో విషం చిమ్మడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో లీకేజీలో నిందితుల్ని పట్టుకున్నారని, అప్పట్లో లక్ష ఇస్తే బదిలీలుజరిగేవని ఇప్పుడు కూడా ఏపీలో అలాంటి పరిస్థితి ఉందన్నారు. డబ్బులిస్తేనే ఏపీలో టీచర్ల బదిలీ చేసే పరిస్థితి ఉందన్నారు. విద్యా సంస్కరణలో ఏపీ మొదట ఉందని బొత్స చెప్పడంపై సిగ్గుపడాలన్నారు. తెలంగాణ వ్యవహారాల్లో షర్మిల, పవన్ కళ్యాణ్, చంద్రబాబు రోజుకొకరు వచ్చి మాట్లాడుతున్నారని, తమను తాము పాలించుకోవడం వచ్చన్నారు. జగన్ ప్రభుత్వం ఇలాంటివి కట్టడి చేయాలని, తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందు ఉందని తమ జోలికి ఆంధ్రా నేతలు రావొద్దని హెచ్చరించారు. తాను చేసిన వ్యాఖ్యలపై స్పందించిన తర్వాతే బొత్స హైదరాబాద్‌లో అడుగుపెట్టాలని గంగుల హెచ్చరించారు.

# కౌన్సిలింగ్ పూర్తి చేసి వెంటనే పోస్టింగ్ ఇవ్వాలి

**జయభేరి, హైదరాబాద్ :**

వైద్యారోగ్య శాఖ అధికారులకు మంత్రి హరీష్ రావ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పదోన్నతులు, బదిలీలుతో పాటు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. డా.బీ.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి హరీశ్ రావ్ వైద్యారోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాలు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టీచింగ్ ఆసుపత్రుల్లో 190 అసిస్టంట్ ప్రొఫెసర్ పోస్టులను అసోసియేట్ ప్రొఫెసర్ గా పదోన్నతులు కల్పించే ప్రక్రియను వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కౌన్సిలింగ్ పూర్తి చేసి వెంటనే పోస్టింగ్ లు ఇవ్వాలన్నారు.



**మంత్రి హరీశ్ రావ్ కీలక ఆదేశాలు**

ప్రొఫెసర్ నుండి అడిషనల్ డీఎంఇగా పదోన్నతి పొందేందుకు వీలుగా వయోపరిమితి 57 ఏళ్ల నుండి 64 ఏళ్లకు పెంచాలని నిర్ణయం. అడిషనల్ డిఎంఇ పదోన్నతి ప్రక్రియ వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశం. ప్రొఫెసర్ల బదిలీల విషయంలో ప్రభుత్వానికి వెంటనే ప్రతిపాదనలు పంపాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రమేష్ రెడ్డి కి ఆదేశాలు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ లోని మొత్తం 112 డిప్యూటీ సివిల్ సర్జన్, సివిల్ సర్జన్ పదోన్నతుల ప్రక్రియ వెంటనే చేపట్టాలి, 15 రోజుల్లోగా పూర్తి చేయాలి. తెలంగాణ వైద్య విధాన పరిషత్ లోని 371 నర్స్ ప్రమోషన్ల ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి. వచ్చే 10 రోజుల్లో లోకలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, నెల రోజుల్లో ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తి చేయాలి.

ఇదే విధంగా ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, రేడియోగ్రఫర్స్ సంబంధించిన పదోన్నతుల ప్రక్రియ వేగవంతం చేయాలి. డెంగ్యూ పరీక్ష నిర్ధారణ కోసం ఉపయోగించే 32 సింగిల్ డోనార్ ప్లేట్ లెట్స్ మిషన్లను రూ. 10 కోట్లతో వెంటనే కొనుగోలు చేసి, అన్ని జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని ఆదేశం. పి.ఎం.పి, ఆర్ఎంపి లకు శిక్షణ ఇచ్చే విషయంపై వైద్యాధికారులకు ముఖ్య అదేశాలు జారీ.. హైకోర్టు ఆదేశాలకు లోబడి వారికి శిక్షణ ఇచ్చే అంశంపై పూర్తి నివేదిక రూపొందించేలా కమిటీ ఏర్పాటు చేయాలి. వారం రోజుల్లో నివేదిక అందించాలని ఆదేశాలు.

ఈ ఏడాది ప్రారంభించే మెడికల్ కాలేజీల విషయంలో ప్రత్యేక శ్రద్ధ సారించాలి. ఈ ఏడాది నుండి తరగతులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఆ దిశగా చర్యలు తీసుకోవాలి.

నిమ్స్ నూతన బిల్డింగ్ నిర్మాణం సంబంధించిన పనులు వేగవంతం చేయాలి. కొత్తగా సమకూర్చుకున్న 228 అమ్మఒడి వాహనాలు, (204) 108 వాహనాలు, 34 హర్సే వాహనాలను ఆగస్టు 1 వ తేదీన ప్రారంభించేందుకు ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి హరీశ్ రావ్ ఆదేశించారు. ఈ సమీక్షలో హెల్త్ సెక్రెటరీ రిజ్వీ, ఆర్ అండ్ బి ఇఎన్సి గణపతి రెడ్డి, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, డిఎంఇ రమేష్ రెడ్డి, టిఎస్ఎంఎస్ఐడిసి ఛైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎండీ చంద్ర శేఖర్ రెడ్డి, టివివిపి కమిషనర్ అజయ్ కుమార్, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ రాజలింగంతో పాటు ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పేపర్ లీక్ కేసులో మరో ఐదుగురి అరెస్ట్.. 84కు చేరిన నిందితులు

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో మరో అయిదుగురిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో గురువారం మరో అయిదుగురిని సిట్ అరెస్ట్ చేసింది. అరెస్ట్ అయిన వారిలో ములుగు అటవీ విశ్వ విద్యాలయంలో పీహెచ్‌డీ చేస్తున్న కామారెడ్డికి చెందిన మణికంఠ, ఖమ్మం జిల్లాకు చెందిన మొక్కల ప్రవీణ్‌కుమార్, హనుమకొండకు చెందిన తాళ్లపల్లి సాయిదీప్, గణేశ్ ఉన్నారు.

నిందితుల్లో మణికంఠ అకౌంట్స్ ఆఫీసర్ పరీక్షలో సాయం కోసం ఏఈ పూల రమేశ్‌కు రూ.2 లక్షలు చెల్లించాడు. మిగిలిన వారు ఏఈ నుంచి ప్రశ్నపత్రం కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో సిట్ దర్యాప్తు తుదిదశకు చేరుకుంది. పేపర్ లీక్ వ్యవహారంతో మొదలైన కేసులో, ఆ తర్వాత హైటెక్ మాస్ కాపీయింగ్ బయట పడింది. దర్యాప్తులో 84 మందిని నిందితులుగా చేర్చారు. న్యూజిలాండ్‌లో ఉన్న ప్రశాంత్ రెడ్డి మినహా 83 మందిని ఇప్పటికే అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. కమిషన్ అధికారుల ఫిర్యాదుపై బేగంబజార్ స్టేషన్‌లో నమోదైన కేసును మార్చి 11న సిట్‌కు బదిలీ చేశారు. టీఎస్‌పీఎస్సీలో పనిచేసే ప్రవీణ్‌కుమార్, కంప్యూటర్ నెట్‌వర్క్ అడ్మిన్‌గా పనిచేసే రాజశేఖర్‌రెడ్డిలు కుట్రలో ప్రధాన పాత్ర పోషించారు. ప్రశ్నాపత్రాలు ఉన్న కస్టోడియన్ కంప్యూటర్ నుంచి గ్రూప్1, డీఏవో, ఏఈఈ, ఏఈ ప్రశ్నపత్రాలను పెన్‌డ్రైవ్‌లోకి కాపీ చేసుకుని వాటిని అమ్ముకున్నారు. గ్రూప్1 ప్రిలిమ్స్ ప్రశ్నపత్రాన్ని తమతో పనిచేసే వారికి, దగ్గరి బంధువులకు అందించారు. మొదట గ్రూప్1 ప్రిలిమ్స్‌కు మాత్రమే ఈ కేసు పరిమితమైందని భావించారు. ఆ తర్వాత మిగిలిన పరీక్షల ప్రశ్నాపత్రాలు కూడా అమ్మేసినట్లు గుర్తించారు. ఈ ప్రశ్నపత్రాలను మార్కెట్లో లక్షలకు విక్రయించినట్టు సిట్ అధికారులు గుర్తించారు. ఇదే కేసులో ప్రధాన నిందితుల నుంచి ప్రశ్నాపత్రాలు కొనుగోలు చేసి వాటితో హైటెక్ కాపీయింగ్‌కు పాల్పడిన మాజీ ఏఈ రమేశ్ ముఠాను కూడా గుర్తించారు. ఈకేసులో గురువారం నాటికి 83 మంది అరెస్టు చేశారు. కేసు కొలిక్కి రావడంతో ఈ నెలాఖరుకు దర్యాప్తును ముగ్గించి ఛార్జిషీటు దాఖలు చేయాలని పోలీసులు భావిస్తున్నారు.



# అభివృద్ధి కోసం మంత్రి నిధులతో శంకుస్థాపన

**జయభేరి, ఘట్కేసర్ :**




ఘట్కేసర్ మునిసిపాలిటీ లో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యాలమాల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డీ, ఘట్కేసర్ మునిసిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మేడ్చల్ గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, కమిషనర్ వేమన రెడ్డి, వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజి రెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ... ఘట్కేసర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మంత్రి 2 కోట్ల 6 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనుల కోసం గురువారం ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో ఘట్కేసర్ మునిసిపాలిటీ గ్రంథాలయ కోసం టీఎస్ ఈడబ్ల్యూఐ డి ఈ ఫండ్స్ నుండి 36 లక్షల నిధులతో పునర్నిర్మాణం కోసం శంకుస్థాపన మూడవ విడత కింద 70 లక్షల ప్రత్యేక నిధులతో ఆర్&బీ వారి ఆధ్వర్యంలో సీసీ, బీట్ రోడ్లు. 1వ వార్డులో సీసీ రోడ్ కి 10 లక్షలు, 7వ వార్డు లో సీసీ రోడ్ కి 10 లక్షలు, 9వ వార్డులో సీసీ రోడ్ కి 10 లక్షలు, 10వ వార్డులో సీసీ రోడ్ కి 10 లకలు, 16వ వార్డు లో సీసీ రోడ్ కి 10 లక్షలు, 17వ వార్డులో లో సీసీ రోడ్ కి 10 లక్షలు, 18వ వార్డు లో సీసీ రోడ్ కి 10 లక్షలు అదేవిధంగా మున్సిపాలిటీ నుండి సాధారణ నిధులతో 8వ వార్డు లో యూ జీ డి లైన్ కోసం 10 లక్షల 50వేలా రూపాయల నిధులతో, 9వ వార్డు లో బీట్ రోడ్ కోసం 12 లక్షలు,మరియు సీసీ రోడ్ కోసం 16.40 వేలు, 11వ వార్డు లో బీట్ రోడ్ కోసం 15 లక్షలు, 17వ వార్డు లో సీసీ రోడ్ కోసం 5 లక్షలు, 16వ వార్డు లో సీసీ రోడ్ మరియు యూజీడీ కోసం 26లక్షల10 వేల రూపాయలతో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. అదేవిధంగా 12వ వార్డులో మహిళలు ఆర్థికంగా స్థిరపడటానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే వివిధ రకాల పథకాలను ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఇటీవల మరో పథకాన్ని మహిళల కోసం కొత్తగా తీసుకొచ్చింది. ఈ పథకానికి 'ఉచిత కుట్టు యంత్రం యోజన 2022' గా నామకరణం చేసింది. ఈ పథకం ద్వారా నిరుపేద మహిళలు సులభంగా ఆదాయం పొందేలా కుట్టు మిషన్లను అందిస్తారు. వారు ఆర్థికంగా ఎదగడానికి ఇది బాగా ఉపయోగపడుతుందనేది రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యం. అర్హత కలిగిన మహిళలకు ప్రభుత్వం ఉచితంగా కుట్టు మిషన్లను అందిస్తోంది. దేశవ్యాప్తంగా ఒక్కో రాష్ట్రంలోని నిరుపేద మహిళలు గుర్తించి వారికి మంత్రి చామకూర మల్లారెడ్డీ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అదుకుంటు అనేక పథకాలు అమలు చేస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వనికి, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మాల్లారెడ్డి కిప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రమాదేవి, బండారు ఆంజనేయులు గౌడ్, కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి,సల్లూరి నాగజ్యోతి నర్సింగ్ రావు, బర్ల శశికళ దేవేందర్ ముదిరాజ్, కడుపొల్లా మల్లేష్, జహంగీర్, బండారు వసంత శ్రీనివాస్ గౌడ్, బేతల నర్సింగ్ రావు, కుతాది రవీందర్, కోఆప్షన్ సభ్యులు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపాల సుధాకర్ రెడ్డి, బ్యాంకు డైరెక్టర్లు, కార్యదర్శులు కమిటీసభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, యువజన సంఘం నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17న తిరుమల శ్రీవారి ఆలయంలో 'ఆణివార ఆస్థానం'




**జయభేరి, తిరుపతి :**

భక్తులకు కీలక అప్డేట్ ఇచ్చింది తిరుమల తిరుపతి దేవస్థానం. శ్రీవారి ఆలయంలో జూలై 17వ తేదీన సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం ఘనంగా జరుగనున్నట్లు తెలిపింది. ఇప్పటికే తిరుమంజనం కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఆణివార ఆస్థానం వేడుక కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఆణివార ఆస్థానం చారిత్రక నేపథ్యం :**

సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతి నాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అయితే సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు అయిన ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుండి టీటీడీ వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. టీటీడీ ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి - ఏప్రిల్ నెలలకు మార్చారు.



**ఉత్సవ విశిష్టత ...**

ఈ ఉత్సవం రోజున ఉదయం బంగారువాకిలి ముందు గల ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయదేవేరులతో కూడిన శ్రీ మలయప్పస్వామివారు గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేస్తారు. మరో పీఠంపై స్వామివారి సర్వసైన్యాధ్యక్షుడైన శ్రీవిష్వక్సేనుల వారు దక్షిణాభిముఖంగా వేంచేపు చేస్తారు. ఈ ఉత్సవమూర్తులతో పాటు ఆనందనిలయంలోని మూలవిరాట్టుకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదిస్తారు. తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయ్యర్ స్వామి పెద్ద వెండితట్టలో ఆరు పెద్ద పట్టువస్త్రాలను తలపై పెట్టుకొని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా విచ్చేస్తారు. వీటిలో నాలుగింటిని మూలమూర్తికి అలంకరిస్తారు. మిగిలిన రెండు వస్త్రాలలో ఒకటి మలయప్పస్వామివారికి, మరొకటి విష్వక్సేనులవారికి అలంకరిస్తారు. శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు తమ తలకు శ్రీవారి పాద వస్త్రంతో "పరివట్టం"(చిన్న పట్టుగుడ్డ) కట్టుకొని స్వామివారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి 'నిత్యైశ్వర్యోభవ' అని స్వామివారిని ఆశీర్వదిస్తారు. ఆ తరువాత అర్చకులు తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయ్యర్ స్వామివారికి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయ్యర్ స్వామివారికి, టీటీడీ తరపున కార్యనిర్వహణాధికారికి 'లచ్చన' అను తాళపు చెవి గుత్తిని వరుస క్రమంలో కుడిచేతికి తగిలిస్తారు. హారతి, చందనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యాదలు చేసిన అనంతరం ఆ తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాల చెంత ఉంచుతారు.

**పుష్ప పల్లకీపై ఊరేగింపు :**

ఆణివార ఆస్థానం సందర్భంగా సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు అత్యంత శోభాయమానంగా అలంకరించిన పుష్పపల్లకీపై తిరుమల పురవీధుల గుండా ఊరేగుతూ భక్తులకు కనువిందు చేస్తారు. ఆణివార ఆస్థానం కారణంగా జూలై 17న కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దు చేసినట్లు టీటీడీ ప్రకటించింది.

# సీనియర్ విద్యార్థులే చంపేశారు,వీడిన హాస్టల్ మర్డర్ మిస్టరీ

**జయభేరి, పశ్చిమ గోదావరి:**

పశ్చిమ గోదావరి జిల్లా బుట్టాయగూడెం పులిరామన్న గూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన హత్య మిస్టరీ వీడింది. గిరిజన బాలుడిని హత్య చేసింది సీనియర్ విద్యార్థులేనని పోలీసులు గుర్తించారు. ఈ ఘటనలో అదే హాస్టల్లో ఉంటున్న మైనర్ బాలల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఏపీలో సంచలనం సృష్టించిన హాస్టల్ విద్యార్థి హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. హత్యకు సీనియర్ విద్యార్థులే కారణమని పోలీసులు తేల్చారు. దారుణానికి పాల్పడిన ఇద్దరు బాలలను రెండు రోజుల వ్యవధిలోనే అరెస్టుచేశారు. విద్యార్థుల అరెస్టులను జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ప్రకటించారు. బుట్టాయగూడెం మండలం ఉర్రింక గ్రామానికి చెందిన గోగుల అఖిల్‌వర్ధన్ రెడ్డి (9) పులిరామన్నగూడెంలోని గిరిజన సంక్షేమ వసతిగృహంలో ఉంటూ నాలుగో తరగతి చదువుతున్నాడు. ఈ నెల పదో తేదీ రాత్రి అతడు నిద్రపోతుండగా గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారు. విద్యార్థి మెడ నులిమి, పీక నొక్కి, కళ్లపై గుద్ది చంపినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. అతడి చేతిలో ఓ లేఖ పెట్టారు. దీనిపై బుట్టాయగూడెం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదుచేసిన పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. పోలీసు జాగిలాలతో గాలించారు. దీంతో అనుమానిత విద్యార్థుల్ని అదే రోజు గుర్తించారు. ఘటన జరిగిన తర్వాత ఘటనా స్థలం పరిసర ప్రాంతాల్లో జాగిలం తచ్చిట్లాడటంతో పోలీసులు విద్యార్థుల్ని విడివిడిగా ప్రశ్నించారు.

పాత గొడవల నేపథ్యంలో అదే వసతిగృహంలో చదువుతున్న ఇద్దరు సీనియర్ విద్యార్థులు నేరానికి పాల్పడినట్లు విచారణలో గుర్తించారు. నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకుని జువెనైల్ హోమ్‌కు తరలించినట్లు ఎస్పీ వివరించారు. హాస్టల్లో జరిగిన గొడవలు, సీనియర్లను గేలి చేయడం వంటి చిన్నపాటి కారణాలతో కక్ష పెట్టుకుని హత్యకు పాల్పడినట్లు చెబుతున్నారు. నిందితులు కూడా మైనర్‌లు కావడంతో వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించనున్నట్లు తెలిపారు.



మరోవైపు హాస్టల్లో హత్యకు గురైన విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల పరిహారం అందచేసింది. పాఠశాల ప్రిన్సిపల్, వార్డెన్, వాచ్‌మాన్‌లపై సస్పెన్షన్ వేటు వేశారు. విద్యార్థుల్ని ఒంటరిగా వదిలేసి సిబ్బంది వెళ్లిపోవడంతోనే ఈ దారుణం జరిగినట్లు భావిస్తున్నారు. పర్యవేక్షణ లేకపోవడంతో పిల్లలు ఏకంగా హత్యలు చేసే స్థాయికి వెళ్లారు. సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ కోసం భారీ ఎత్తున ఖర్చు చేస్తున్నా సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. మరోవైపు హత్య జరిగిన హాస్టల్ ప్రాంగణంలోనే బాలుడి సోదరుడు కూడా ఆరో తరగతి చదువుతున్నాడు. నిద్రలో ఉన్న బాలుడిని తీసుకెళ్లి గొంతు నులిమి హత్య చేసినట్లు గుర్తించారు.

## వనమైసమ్మ తల్లి పూజలో పాల్గొన్న దర్గా



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ బి.పి.ఎం కాలనీలో బల్లెపు నర్సింగరావు, రమేష్, చంద్ర శేఖర్ ల ఆహ్వానము మేరకు వనమైసమ్మ తల్లి పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్న చైర్మన్ జిల్లా గ్రంథాలయ సంస్థ మేడ్చల్ మల్కాజిగిరి & పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ 5వ డివిజన్ నాయకులు దేశగొని శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి పాశం రాజు యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు దుబ్బాక జైహింద్ గౌడ్, ఎస్. టీ సెల్ కార్యదర్శి శీను నాయక్, తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.

## శ్రీ పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**జయభేరి, మేడిపల్లి :**

పర్వతాపూర్ సత్యనారాయణపురంలో నెలకొన్న శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆలయ పునః నిర్మాణ పనులు జే.ఎస్.ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్, కాలనీవాసుల సహకారంతో పూర్తి కావొచ్చిన నేపథ్యంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, దేవాలయ సంప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం నూతన వస్త్రాలంకరణ, ఒడి బియ్యంతో పాటు బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ నగర పాలక సంస్థ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ శారద ఈశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ కొడే పోచయ్య, బచ్చ రాజు, కో ఆప్షన్ సభ్యుడు చిలుముల జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ దేవతల చల్లని చూపులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో స్మరిస్తే ఎటువంటి చీడ, పీడలు లేకుండా, దుష్ట శక్తులు ధరి చేరకుండా, కరువు, కాటకాలు రాకుండా అన్ని వేళలా రక్షణ కల్పిస్తారన్నారు. నిత్య జీవితంలో ఎటువంటి ఆపదలు ఎదురైనా ఆ తల్లి దీవెనలతో పటాపంచలవుతాయని అన్నారు. సదా మనకు రక్షణగా నిలిచే గ్రామ దేవతల ఆరాధన ఎంతో ప్రశస్తమైనదన్నారు. పోచమ్మ తల్లి ఆలయాన్ని పునః నిర్మించి, సుందరంగా తీర్చిదిద్దడంలో పూర్తి ఆర్థిక, సహాయ సహకారాలు అందిస్తున్న జే.ఎస్.ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రతినిధులను, కాలనీవాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణపురం శ్రీ రమణ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కె. మల్లా రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెల్లంకి శశిధర్ రెడ్డి, కార్యదర్శి ధీరజ్ రెడ్డి, జే.ఎస్ .ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రతినిధులు కొత్త రఘురాం గౌడ్, జాలపు శ్యామ సుందర్ రెడ్డి, డి. నర్సయ్య గౌడ్, ఆంధ్రపు వెంకటేష్, కాలనీవాసులు ప్రతాప్ రెడ్డి, రంగా రెడ్డి, మహేందర్ రెడ్డి,ధనుంజయ గౌడ్, త్యాడం భాస్కర్లతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.



పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి తన సొంత గ్రామం ఐన ఇక్కుర్తి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాలలో గురువారం సొంత ఖర్చులతో విద్యార్థినివిద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమరెందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మొగులయ్య, రవిందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మంగరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

**జయభేరి, మేడిపల్లి :**



ప్రభాత జయభేరి jayabheridaily.com



## అమర్‌నాథ్ యాత్రలో విషాదం

అమర్‌నాథ్ యాత్రలో గడిచిన 24గంటల వ్యవధిలో ఐదుగురు యాత్రికులు గుండెపోటుతో మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయాల్లో జరిగే ఈ యాత్రకు వెళ్లిన వారిలో ఈ ఏడాది మృతి చెందిన వారి సంఖ్య 19కి చేరినట్టు అధికారులు వెల్లడించారు. తాజాగా మృతి చెందిన ఐదుగురిలో అనంతనాగ్ జిల్లాలోని పెహల్గాం మార్గంలో ముగ్గురు.. గాందర్‌బల్ జిల్లా బల్తాల్ మార్గంలో ఇద్దరు ఉన్నట్టు అధికారులు తెలిపారు. మృతుల్లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు, మధ్యప్రదేశ్‌కు చెందిన మరో ఇద్దరు ఉండగా.. ఇంకో వ్యక్తి వివరాలను గుర్తించాల్సి ఉందని తెలిపారు.
అమర్‌నాథ్ యాత్ర విధులకు వెళ్లిన ఒక ఐటీబీపీ అధికారి ప్రాణాలు కోల్పోగా.. తాజాగా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ యాత్ర మొదలైనప్పట్నుంచి మొత్తం మృతుల సంఖ్య 19కి చేరింది. అమర్‌నాథ్ యాత్రికులు, విధులకు వెళ్లిన భద్రతా సిబ్బంది మరణానికి కారణం అక్కడి అసాధారణ పరిస్థితులే అని అధికారులు చెబుతున్నారు. అధిక ఎత్తులో ఆక్సిజన్ గాఢత తక్కువగా ఉండటం వల్ల గుండెపోటుకు గురయ్యే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. మంగళవారం వరకు అమర్‌నాథ్ క్షేత్రాన్ని 1,37,353మంది యాత్రికులు సందర్శించారని అధికారులు వెల్లడించారు. దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తున ఉన్న అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర వార్షిక యాత్ర జులై 1 నుంచి మొదలై ఆగస్టు 31 వరకు కొనసాగనున్న విషయం తెలిసిందే.



## హిమాచల్‌ప్రదేశ్‌లో తగ్గని వరుణ బీభత్సం

హిమాచల్‌ప్రదేశ్‌లో వరుణ బీభత్సం ఇంకా కొనసాగుతూనే ఉన్నది. రాష్ట్రమంతటా వానలు పడుతూనే ఉన్నాయి. ఈ వర్షాలు, వరదల కారణంగా భారీగా ప్రాణ నష్టం జరిగింది. రోజూ మరణాల సంఖ్య పెరుగుతూనే ఉన్నది. బుధవారం మధ్యాహ్నానికి హిమాచల్‌ప్రదేశ్‌లో వర్షాలు, వరదలవల్ల ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 88 కి చేరింది. మరో 16 మంది గల్లంతయ్యారు. అదేవిధంగా ఇప్పటివరకు 100 మంది గాయపడ్డారు. ఈ వర్షాలవల్ల పశునష్టం కూడా భారీగానే సంభవించింది. ఇప్పటివరకు మొత్తం 492 పశువులు మృతిచెందాయి. అంతేగాక 170 ఇళ్లు పూర్తిగా, 600 ఇళ్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. దాదాపు 450 పశువుల కొట్టాలు కూలిపోయాయి. ఇవాళ సాయంత్రం హిమాచల్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్ వెల్లడించిన నివేదికలో ఈ వివరాలను పొందుపర్చింది.



## ఫ్రాన్స్‌లో నరేంద్ర మోడికి రెడ్ కార్పెట్ స్వాగతం

రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్‌కు చేరుకున్న ఆయనకు రెడ్ కార్పెట్ స్వాగతం పలికారు. ఫ్రాన్స్ ప్రధాని ఎలిజబెత్ బార్న్ ప్రధాని మోదీని రిసీవ్ చేసుకున్నారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించారు. ప్రధాని మోదీ తాను ఫ్రాన్స్‌కు చేరుకున్నట్లు ట్వీట్ చేశారు. స్వాగత కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను పోస్ట్ చేశారు. ఈ పర్యటనలో భాగంగా భారత్ ఫ్రాన్స్‌ల పరస్పర సహకారాన్ని మరింత పెంపొందించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యానికి 25 ఏళ్లు పూర్తయిన వేళ మోదీ ఈ పర్యటన చేపడుతున్నారు. ప్రధాని మోదీ తొలుత ఫ్రాన్స్ ప్రధాని ఎలిజబెత్ బార్న్‌తో సమావేశమవుతారు. అనంతరం సెనేట్‌ను సందర్శించి.. సెనేట్ అధ్యక్షుడు గెరాడ్ లార్చర్‌తో భేటీ కానున్నారు. భారత కాలమానం ప్రకారం రాత్రి 11 గంటల సమయంలో.. ప్రవాస భారతీయుల సమావేశంలో పాల్గొని ప్రసంగించనున్నారు. ఆ తర్వాత.. ఎలీసీ ప్యాలెస్‌లో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ ఏర్పాటు చేసిన ప్రైవేట్ విందులో పాల్గొననున్నారు. ఇదిలా ఉండగా.. మెక్రాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ.. ఆ దేశ 'నేషనల్ డే' వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కానున్న విషయం తెలిసిందే. పారిస్‌లో శుక్రవారం జరగనున్న నేషనల్ డే పరేడ్‌లో మోదీ పాల్గొననున్నారు. ఇందులో భారత త్రివిధ దళాలూ భాగస్వామ్యం కానున్నాయి.

# తెలంగాణ హైకోర్టుకు తాత్కలిక

## సీజేగా నవీన్‌రావు, కర్ణాటకకు కన్నెగంటి లలిత

**జయభేరి, హైదరాబాద్ :**



తెలంగాణ హైకోర్టు తాత్కలిక సీజేగా జస్టిస్ పొనుగోటి నవీన్ రావును నియమిస్తూ కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టు న్యాయమూర్తుల్లో సీనియర్‌గా ఉన్న నవీన్‌రావు కేవలం ఒక్కరోజే ఆ పదవిలో ఉంటారు. నేటితో ఆయన పదవీ కాలం పూర్తి కానుండటంతో సాయంత్రం పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో జస్టిస్ షావిలి బాధ్యతలు చేపడతారని ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ హైకోర్టు తాత్కలిక ప్రధాన న్యాయమూర్తిగా ఒకే ఒక్క రోజు జస్టిస్ నవీన్ రావు బాధ్యతలు చేపడతారు. నేడు ఒక్కరోజే బాధ్యతల్లో ఉంటారు. సాయంత్రం పదవీ విరమణ చేస్తారు. రేపటి నుంచి ఆ స్థానంలోకి జస్టిస్ షావిలి బాధ్యతలు స్వీకరించనున్నారు. చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌కు సుప్రీంకోర్టు సీజేగా పదోన్నతి రావడంతో నవీన్ రావుకు ఆ బాధ్యతలు అప్పగిస్తూ కేంద్ర న్యాయ శాఖ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు జడ్జిల్లో అత్యంత సీనియర్ జడ్జి అయిన జస్టిస్ నవీన్‌కు బాధ్యతలు అప్పగిస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 223 కింద దాఖలైన అధికారాలను అనుసరించి ఈ మేరకు రాష్ట్రపతి నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జస్టిస్ నవీన్‌రావు శుక్రవారం పదవీ విరమణ చేయనుండటంతో ఒక్కరోజు మాత్రమే పదవిలో కొనసాగుతారు. మరుసటి రోజు నుంచి సీనియారిటీలో ముందున్న జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తిస్తారు. జస్టిస్ ఉజ్జల్‌భూయాన్‌ను సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమించిన నేపథ్యంలో ఆ స్థానంలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే పేరును సుప్రీంకోర్టు కొలీజియం ఈనెల 5న కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. అరాధే నియామకానికి రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయాల్సి ఉంది. కొత్త ప్రధాన న్యాయమూర్తి ఖరారై, ప్రమాణం చేసేంతవరకూ వరకు జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు నిర్వర్తిస్తారు. మరోవైపు ఒక్క రోజు సీజేగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ నవీన్‌రావు 1986లో న్యాయవాద వృత్తి ప్రారంభించారు. 2013 ఏప్రిల్ 12న ఉమ్మడి ఏపీ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2014 సెప్టెంబరు 8 నుంచి శాశ్వత న్యాయమూర్తి హోదా పొందారు. శనివారం నుంచి తాత్కాలిక సీజే బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ అభినందన్ కుమార్ షావిలి 1989 ఆగస్టు 31న న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. 2017 సెప్టెంబరు 21న ఉమ్మడి ఏపీ హైకోర్టులో న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

**కర్ణాటకకు కన్నెగంటి లలిత బదిలీ...**

తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ కన్నెగంటి లలితను తెలంగాణ హైకోర్టు నుంచి కర్ణాటకకు బదిలీ చేస్తూ కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేసిన కన్నెగంటి లలితను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ చేశారు. ఆ తర్వాత కొద్ది నెలల క్రితమే కర్ణాటకకు బదిలీ చేస్తూ నిర్ణయించారు. కన్నెగంటి లలితను బదిలీ చేయడానికి తాజాగా రాష్ట్రపతి అమోదం తెలపడంతో గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. అటు ఏపీ హైకోర్టులో న్యాయమూర్తిగా పని చేస్తున్న జస్టిస్ దోనాడి రమేష్‌ను అలహాబాద్ బదిలీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు న్యాయమూర్తులను ఒకేసారి వేరే రాష్ట్రాలకు బదిలీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# నా వ్యాఖ్యలు వక్రీకరించారు

## ఉచిత విద్యుత్ పెటేంట్ మా పార్టీదేనన్న రేవంత్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్ :**



బీఆర్ఎస్ పై ఫైర్ అయ్యారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. ఉచిత కరెంట్ పై తాను చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. రైతులకు ఉచిత విద్యుత్ స్కీమ్ ను తీసుకొచ్చిందే కాంగ్రెస్ అని స్పష్టం చేశారు.
విద్యుత్ అంశంపై అమెరికాలో తాను చేసిన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన.... తాను మాట్లాడిన వీడియోలను బీఆర్ఎస్ పార్టీ వాళ్లు అనుకూలంగా కట్ చేసుకొని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం హయంలో జరిగిన బషీర్ బాగ్ కాల్పుల సమయంలో కేసీఆర్ ఆ పార్టీలో కీలకంగా ఉన్నారని గుర్తు చేశారు. నాటి రైతుల పరిస్థితులను గమనించిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం... ఉచిత విద్యుత్ తో పాటు రైతులపై నమోదైన అన్ని కేసులను హామీ ఇచ్చిందన్నారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఎన్నికయ్యారని చెప్పారు. ప్రమాణస్వీకారం సందర్భంగా... ఉచిత విద్యుత్ ఫైల్ పై సంతకం చేశారని అన్నారు. ఉచిత్ విద్యుత్ తో పాటు నాణ్యమైన విద్యుత్ ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని స్పష్టం చేశారు. "ఉచిత విద్యుత్ పెటేంట్ కాంగ్రెస్ పార్టీదే. సొంతంగా వ్యవసాయం చేసిన వ్యక్తిని నేను. వ్యవసాయం గురించి పూర్తిగా నాకు తెలుసు. నేను దళారుల కుమారుడిని కాదు. దమ్ముంటే కేటీఆర్ నాతో పాటు వ్యవసాయ పనులు చేయడానికి రావాలి! విద్యుత్ డిస్కమ్‌లను కేసీఆర్ కుప్పకూల్చేశారు. వారి స్వలాభాల కోసం విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. 2వేల కోట్ల యూనిట్ల విద్యుత్ ను రైతులకు ఉచితంగా ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. రైతులకు తెలంగాణ సర్కార్ 24 గంటల కరెంట్ ఇవ్వటం లేదు. కేవలం 12 గంటలు కూడా ఉచిత విద్యుత్ సరఫరా కావటం లేదు. ఉచిత విద్యుత్ విషయంలో కాంగ్రెస్ కు ఎలాంటి ఇబ్బంది లేదు. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలనేదే కాంగ్రెస్ విధానం. ఇదే విషయంపై అనేక సార్లు ధర్నాలు చేశాం. నేను కూడా ఖమ్మంలో స్వయంగా ధర్నాలో పాల్గొన్నాను. ప్రజలకు నష్టం చేకూర్చే ఏ పని మేం చేయం. అవినీతికి మారుపేరైన కేసీఆర్ ను రద్దు చేసి తీరుతాం. ఉచిత విద్యుత్ ముసుగులో ఏడాదికి 8వేల కోట్ల అవినీతికి కేసీఆర్ పాల్పడుతున్నాడు. ఎంపీ కోమటిరెడ్డి సవాల్ విసిరి... ఇవాళ సబ్ స్టేషన్ కు వెళ్లారు. అక్కడికి విద్యుత్ శాఖ మంత్రి ఎందుకు రాలేదు. 24 గంటల కరెంట్ పై మా పార్టీ నేతలు విసిరిన సవాల్ ను కేటీఆర్ స్వీకరిస్తారా...?" అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

# మరో వివాదంలో ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి

పైలట్ రోహిత్ రెడ్డి... తాండూరు ఎమ్మెల్యే...! 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున గెలిచిన ఇయన.... ప్రస్తుతం బీఆర్ఎస్ లో చేరారు. గతేడాది ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఫిర్యాదు దారుడిగా కూడా ఉన్నారు. సంచలనం సృష్టించిన ఈ కేసులో పైలట్ కీలకంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో... రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు వై కేటగిరి సెక్యూరిటీని కల్పించింది. ఆ తర్వాత కూడా రోహిత్ రెడ్డికి సంబంధించి ఒకటి రెండు వివాదాలు కూడా తెరపైకి రాగా... తాజాగా మరోకటి వచ్చింది. ప్రభుత్వం కేటాయించిన సెక్యూరిటీ ఫొటోషూట్ చేయించుకున్న దృశ్యాలు బయటికి వచ్చాయి. ఇవన్నీ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

**ఎమ్మెల్యే తీరుపై విమర్శలు...**

ఈ వీడియోలు బయటికి రావటంతో... ఎమ్మెల్యే తీరుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ప్రజాప్రతినిధుల భద్రత కోసం సెక్యూరిటీ కేటాయిస్తే... వారిని ఇలా ఫొటోషూట్ కోసం వాడుకుంటరా అని ప్రశ్నిస్తున్నారు. రెండు వైపులా సెక్యూరిటీతో వస్తుండగా సినిమాల్లో మాదిరిగా రోహిత్ రెడ్డి నడచుకుంటూ వస్తున్నట్లు వీడియోలో ఉంది. వీటిపై నెటిజన్లు రకరకాలుగా నిలదీస్తూ... కామెంట్లు పెడుతున్నారు.

**యాగంలో అపశృతి....**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తాండూరులో అతిరుద్ర మహా యాగం నిర్వహిస్తున్నారు. అయితే ఇందులో అపశ్రుతి చోటు చేసుకుంది. గత పదమూడు రోజులుగా అతిరుద్ర మహా యాగం నిర్వహిస్తుండగా... ఇవాళ్టితో ముగియనుంది. ఈ క్రమంలో ధాన యాగశాలలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఫలితంగా అతిరుద్ర మహా యాగం మండపం కాలిపోయినట్లు సమాచారం. ఫలితంగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బంది మాటలను అదుపులోకి తీసుకొచ్చింది. సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు ఈ యాగానికి చాలా మంది ప్రముఖులు హాజరయ్యారు.



# జల దిగ్భంధంలో దేశ రాజధాని.. నీట మునిగిన పలు ప్రాంతాలు

**జయభేరి, ఢిల్లీ:**

యమున నది వరదలకు ఢిల్లీ నగరం జల దిగ్భంధంలో చిక్కుకుంది. నగరంలోని ప్రధాన ప్రాంతాలు నీటిలో చిక్కుకుపోయాయి. రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. యమున నది మహోగ్రంగా, ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. ఢిల్లీలోని నది సమీప ప్రాంతాల్లోకి నీరు చొచ్చుకువచ్చింది. నదిలో నీటి మట్టం గరిష్ట స్థాయికి చేరింది. గురువారం యమున నదిలో 208.48 మీటర్ల గరిష్ట నీటిమట్టం ఉంది. మూడు రోజుల పాటు కురిసిన వర్షాలకు తోడు, హరియాణా నుంచి వచ్చిన వరద నీరు యమున నది ఉగ్ర రూపానికి కారణమయ్యాయి. వరద నీరు ఢిల్లీ లోని ఎర్ర కోటలోకి కూడా చేరింది. ఎర్ర కోటలో మోకాల్లోతు నీరు నిలిచింది. రైల్వే ట్రాకుల పైకి నీరు చేరడంతో, జులై 7 నుంచి జులై 15 మధ్య దాదాపు 300 ఎక్స్ ప్రెస్ రైళ్లను, 406 ప్యాసెంజర్ రైళ్లను రద్దు చేశారు.

దేశ రాజధాని ఢిల్లీలో వరద పరిస్థితి ప్రమాదకరంగా మారడంతో.. ఇళ్లల్లో నుంచి బయటకు రావద్దని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నగర ప్రజలను కోరారు. అత్యవసరమైతే తప్ప ఇళ్లల్లో నుంచి బయటకు రావద్దని కోరారు. ఉద్యోగస్తులు ఇంటి నుంచే పని చేయాలని కోరారు. వర్షాలు, వరదల కారణంగా సోమవారం వరకు ఢిల్లీలోని పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. వరద నీరు యమున బ్యాంక్ మెట్రో స్టేషన్ ని ముంచెత్తింది. దాంతో మెట్రో రైలు సేవలు నిలిచిపోయాయి. గురువారం సాయంత్రం నుంచి యమున నదిలో నీటి మట్టం తగ్గే అవకాశముంది.








## ఒకే రోజు రూ. 2వేలు పెరిగిన వెండి.. రూ. 55వేలను తాకిన పసిడి ధర!

దేశంలో బంగారం ధరలు శుక్రవారం స్వల్పంగా పెరిగాయి. 10గ్రాముల పసిడి(22క్యారెట్లు) ధర రూ. 350 పెరిగి.. రూ. 55,000కి చేరింది. గురువారం ఈ ధర రూ. 54,650గా ఉండేది. ఇక 100 గ్రాముల(22క్యారెట్లు) బంగారం ధర రూ. 3500 పెరిగి, రూ. 5,50,000కి చేరింది. 1 గ్రామ్ గోల్డ్ ధర ప్రస్తుతం రూ. 5,500గా కొనసాగుతోంది. మరోవైపు 24 క్యారెట్ల బంగారం(10గ్రాములు) ధర రూ. 380 వృద్ధి చెంది.. రూ. 60,00కి చేరింది. హైదరాబాద్లో ప్రస్తుతం 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 55,000గా ఉంది. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 60,000గా నమోదైంది. విజయవాడ, విశాఖపట్నంలో కూడా ధరలు ఈ విధంగానే ఉన్నాయి. అహ్మదాబాద్లో.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 55,050గా.. 24 క్యారెట్ల పసిడ ధర రూ. 60,050గా కొనసాగుతోంది. ద్రవ్యోల్బణం, ఫెడ్ వడ్డీ రేట్లు, అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి వంటి అంశాలు పసిడి ధరల్లో హెచ్చుతగ్గులకు కారణమవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

**భారీగా పెరిగిన వెండి ధరలు..**

దేశంలో వెండి ధరలు భారీగా పెరిగాయి. ప్రస్తుతం.. 100 గ్రాముల వెండి ధర రూ. 7,560గా ఉంది. ఇక కేజీ వెండి ధర రూ. 2వేలు పెరిగి రూ. 75,600గా కొనసాగుతోంది. క్రితం రోజు ఈ ధర రూ. 73,600గా ఉండేది. హైదరాబాద్లో కేజీ వెండి ధర రూ. 79,500 పలుకుతోంది. వెండి ధరలు కోల్కతాలో రూ. 75,600.. బెంగళూరులో రూ. 74,500గా ఉంది.



# క్రిషి 2.0 డ్రోన్ వచ్చేసింది... ఒక్క రోజులోనే 30 ఎకరాల్లో పిచికారీ


**దేశంలో ప్రముఖ డ్రోన్ తయారీ, టెక్నాలజీ ప్రొవైడర్ డ్రోగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మానవరహిత వైమానిక వాహనం (యుఏవి) క్రిషి 2.0ను ఆవిష్కరించింది. ఇది వ్యవసాయ రంగంలో ఎంతో తోడ్పాటును అందించనుంది. కొంతకాలంగా వ్యవసాయ రంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయి. సంప్రాదాయ పద్ధతిలో కాకుండా... సాంకేతికతో కూడిన వ్యవసాయం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలోనే అనేక సంస్థలు... రైతన్నలకు ఉపయోగపడే టెక్నాలజీని తీసుకొస్తున్నారు. తాజాగా హైదరాబాద్ కు చెందిన డ్రోగో డ్రోన్స్ అనే కంపెనీ.... వ్యవసాయానికి ఉపయోగపడే డ్రోన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. దాదాపు ఏడాదికి మూడు వేల డ్రోన్స్ ను ఉత్పత్తి చేసే పనిలో ఉంది. ఇందులో భాగంగా... మానవరహిత వైమానిక వాహనం (యుఏవి) క్రిషి 2.0 ను ఆవిష్కరించింది.**



**జయభేరి, హైదరాబాద్ :**

భారతదేశంలో ప్రముఖ డ్రోన్ తయారీ, టెక్నాలజీ ప్రొవైడర్ డ్రోగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్... మానవరహిత వైమానిక వాహనం (యు ఏ వి ) క్రిషి 2.0 ను ఆవిష్కరించింది. క్రిషి 2.0 డ్రోన్ 10 కిలోల పేలోడ్ సామర్థ్యంతో రూపొందించబడింది, ఈ డ్రోన్ రోజుకు 30 ఎకరాల్లో క్రిమిసంహారక, పురుగు మందులను పిచికారీ చేస్తుంది . నెలలో 750 నుండి 900 ఎకరాల్లో రైతులు తమ పంటలను కాపాడుకునేలా అవసరమైన మందులను పిచికారీ చేసే అవకాశం ఉంది. డ్రోగో డ్రోన్స్ సంస్థ ఇటీవల కాలంలో సర్వేయింగ్, మ్యాపింగ్ లలో అందిస్తున్న సేవలను రైతాంగానికి ఉపయోగపడే డ్రోన్ల తయారీవైపు మళ్లించింది. ఈ డ్రోన్ల తయారీకి అవసరమైన సర్టిఫికెట్ ను కేంద్రం తాజాగా డ్రోగో డ్రోన్స్ కు అందచేసింది. ఈ డ్రోన్లను హైదరాబాద్ తో పాటు, ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఏర్పాటు చేసిన కేంద్రంలో తయారు చేయనున్నారు. ఏడాదికి మూడువేల డ్రోన్లను తయారు చేయనుంది. డిమాండ్ ను బట్టి డ్రోన్ల తయారీని పెంచనుంది. డ్రోన్ఆధారిత థర్మల్ ఇమేజింగ్, లిడార్ సేవలను డ్రోగో డ్రోన్స్ ఇప్పటి వరకు అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా డ్రోగో డ్రోన్స్ సంస్థ సిఈ ఓ యశ్వంత్ బొంతు మాట్లాడుతూ “ఎంతో ఉత్సాహంతో, మేము క్రిషి 2.0ని ప్రపంచానికి అందిస్తున్నాము అని తెలిపారు. “అవిశ్రాంతంగా పరిశోధన, అభివృద్ధిలో భాగస్వామ్యమైన మా బృందం అంచనాలకు మించిన అద్భుతమైన డ్రోన్ను రూపొందించింది. క్రిషి 2.0 ఒక ఊహించని మార్పును వ్యవసాయ రంగంలో ఆవిష్కరించడానికి సిద్ధంగా ఉంది, ఇది వ్యవసాయ రంగాన్ని శాశ్వతంగా మారుస్తుందని నమ్ముతున్నాము అని తెలిపారు . ఆధునిక వ్యవసాయం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి క్రిషి 2.0 రూపొందించబడింది . దేశంలో తయారు చేసిన ఈ వ్యవసాయ డ్రోన్ పొలాల్లో ఎరువులు, పురుగుమందులను పిచికారీ చేయడానికి ప్రత్యేకంగా రూపొందించామని ఆయన తెలిపారు . క్రిమిసంహారక మందులను పిచికారీ చేసే సమయంలో రైతులు ఎదుర్కొనే ఇబ్బందులను తొలగించటం తో పాటు రైతులకు ఖర్చు తగ్గిస్తుందని, సమయం ఆదా అవుతుందని” యశ్వంత్ తెలిపారు.

తాజా అంచనాల ప్రకారం... డ్రోన్ సేవల రంగం వార్షిక అమ్మకాల టర్నోవర్ వచ్చే మూడేళ్లలో రూ.30,000 కోట్లకు పైగా పెరగవచ్చు అని అన్నారు యశ్వంత్. పర్యవసానంగా, దేశంలో ఐదు లక్షల మందికి ఉపాధి కలుగుతుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. "దేశంలో డ్రోన్ మార్కెట్ లో వ్యవసాయ రంగం కీలకమైనది. పంటల పరిరక్షణ, పర్యవేక్షణ, అధిక ఫలసాయానికి డ్రోన్ల వినియోగం పెరుగుతోంది. "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమం, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పంటల బీమా పథకం) వంటి కార్యక్రమాలు డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. డ్రోగో డ్రోన్స్ అత్యాధునిక తయారీ యూనిట్, అధునాతన సాంకేతికత, నైపుణ్యంతో నెలకొల్పారు నెలకు 200 డ్రోన్లను ఇది తయారు చేస్తుంది. డ్రోన్ పరిశ్రమలో అగ్రశ్రేణి డ్రోన్లకు పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి డ్రోగో సంస్థ సిద్ధంగా ఉంది. డ్రోగో సంస్థ ఆంధ్రప్రదేశ్ లో 26 సేవా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది" అన్నారు.



## నేడే చంద్రయాన్ 3 లాంచ్.. చరిత్రకు అడుగు దూరంలో ఇస్రో!

**జయభేరి, శ్రీహరికోట:**

చంద్రయాన్ 3 లాంచ్కు సర్వం సిద్ధమైంది. బాహుబలి రాకెట్లో ఈ చంద్రయాన్ 3.. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల 3 నిమిషాలకు శ్రీహరికోట నుంచి నింగికి ఎగురనుంది! జులై 13 మధ్యాహ్నం 1 గంట 5 నిమిషాలకు చంద్రయాన్ 3 కౌంట్డౌన్ను ప్రారంభించింది ఇస్రో. మార్క్ 3 (ఎల్వీఎం3) ఎం4 రాకెట్లో ఈ చంద్రయాన్3ని లాంచ్ చేయనున్నారు. ఇదొక బాహుబలి రాకెట్ అని పేరు ఉంది. చంద్రయాన్ 3 లాంచ్ నేపథ్యంలో సుదర్శన్ పట్నాయక్ రూపొందించిన సైకత శిల్పం ఆకట్టుకుంది. ఇస్రో టీమ్కు గుడ్ లక్ చెబుతూ ఒడిశా పూరీ తీరాన.. ఈ సైకత శిల్పాన్ని రూపొందించారు పట్నాయక్. చంద్రుడి మీద భారత్కు ఇది మూడో మిషన్. శ్రీహరికోట నుంచి మధ్యాహ్నం 2:35 గంటలకు టేకాఫ్ అవ్వనుంది. చంద్రయాన్ 3 లాంచ్కు ముందు తిరుపతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమ్నాథ్.



## 'శ్రీచైతన్య' విద్యాసంస్థల అధినేత బీఎస్ రావు కన్నుమూత!

**జయభేరి, హైదరాబాద్ :**

తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతిగాంచిన విద్యాసంస్థల్లో ఒకటైన శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బొప్పన సత్యనారాయణరావు (75) గురువారం కన్నుమూశారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన హైదరాబాద్ లో తుదిశ్వాస విడిచారు. ఆయన భౌతికకాయాన్ని విజయవాడ తరలించిన అనంతరం... అక్కడే అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు బంధువులు చెబుతున్నారు! ఇంగ్లండ్ ఇరాన్ లో సుమారు 16 ఏళ్ల పాటు మెడిసిన్ ప్రాక్టీస్ చేసిన డాక్టర్ బీఎస్ రావు ఆయన భార్య డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి తో కలిసి ఇండియాకు తిరిగివచ్చారు. అనంతరం 1986లో శ్రీచైతన్య విద్యాసంస్థలను స్థాపించారు. అయితే తొలుత విజయవాడలో బాలికల జూనియర్ కళాశాల ప్రారంభించారు. తర్వాత హైదరాబాద్ లో 1991లో బాయ్స్ జూనియర్ కాలేజీని ప్రారంభించారు. అనంతరం అంచెలంచెలుగా దేశవ్యాప్తంగా విస్తరించారు. ప్రస్తుతం ఈ సంస్థ పేరుమీద దేశ వ్యాప్తంగా 321 జూనియర్ కళాశాలలు 322 టెక్నో స్కూల్స్ 107 సి.బి.ఎస్.ఇ. స్కూల్స్ ఉండగా.. మొత్తం శ్రీచైతన్య విద్యాసంస్థల్లో దాదాపు 8.5లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలుస్తుంది. ఇలా శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ పేరుతో బీఎస్ రావు విద్యా సంస్థలు స్థాపించి సేవలు అందించారు! ఆయన మరణంతో శ్రీ చైతన్య విద్యా సంస్థల్లో పని చేస్తున్న వారందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతి పట్ల విద్యార్థులు పూర్వ విధార్థులు టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ మొదలు అంతా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు!




## పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో తృణమూల్ క్లీన్ స్వీప్

**జయభేరి, పశ్చిమ బెంగాల్:**

పశ్చిమ బెంగాల్ గ్రామ పంచాయతి ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. బుధవారం ఉదయం వరకు 34,359 గ్రామ పంచాయతి సీట్లను టీఎంసీ గెల్చుకోగా, 9,545 సీట్లను బీజేపీ గెల్చుకుంది. తీవ్రమైన హింసాత్మక ఘటనల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ లో పంచాయతి ఎన్నికలు జరిగాయి. కౌంటింగ్ కొనసాగుతోంది. పశ్చిమబెంగాల్ లో జిల్లాపరిషత్, పంచాయతి సమితి, గ్రామ పంచాయతి అనే మూడంచెల వ్యవస్థ అమల్లో ఉంది. బుధవారం ఉదయం నాటికి ప్రకటించిన ఫలితాల ప్రకారం.. ఎన్నికలు జరిగిన మొత్తం 63,229 సీట్లకు గానూ.. అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ 34,359 గ్రామ పంచాయతి సీట్లను గెల్చుకుంది. 752 సీట్లలో ఆధిక్యంలో ఉంది. బీజేపీ 9,545 సీట్లను గెల్చుకుని, 180 సీట్లలో ఆధిక్యంలో ఉంది. సీపీఎం 2,885 సీట్లను గెల్చుకుని, 96 సీట్లలో ఆధిక్యంలో ఉంది. కాంగ్రెస్ పార్టీ 2,498 సీట్లను గెల్చుకుని, 72 సీట్లలో ఆధిక్యంలో ఉంది. రెండో స్థానంలో నిలిచిన బీజేపీ కన్నా టీఎంసీ దాదాపు 4 రెట్లు అధికంగా సీట్లను సాధించగలిగింది. పశ్చిమబెంగాల్ లో పంచాయతి ఎన్నికలు అత్యంత హింసాత్మక వాతావరణంలో జరిగాయి. యథేచ్ఛగా రిగ్గింగ్ జరిగిందన్న ఆరోపణలు వచ్చాయి. హింసాత్మక ఘటనలు, రిగ్గింగ్ ఆరోపణల నేపథ్యంలో 696 సీట్లకు రీ పోలింగ్ జరపాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. కోల్ కతా హై కోర్టు ఆదేశాల మేరకు ఈ ఎన్నికల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర బలగాలను మోహరించారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతి ఎన్నికల్లో టీఎంసీ ఘన విజయం ఖాయమైన నేపథ్యంలో.. పార్టీ చీఫ్, ముఖ్యమంత్రి మమత బెనర్జీ స్పందించారు. ఓటర్లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమబెంగాల్ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటుందని మరోసారి రుజువైందని ఫేస్ బుక్ లో రాసిన ఒక పోస్ట్ లో వ్యాఖ్యానించారు.

ప్రభాత జయభేరి jayabheridaily.com

## పెంపుడు కుక్క కాటును నిర్లక్ష్యం చేసిన మహిళ, పరిస్థితి విషమించి మృతి!



**జయభేరి, యాదాద్రి**

పెంపుడు కుక్క కాటును నిర్లక్ష్యం చేసిన ఓ మహిళ ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన యాదాద్రి జిల్లాలో చోటుచేసుకుంది. కుక్కకాటును నిర్లక్ష్యం చేస్తే భారీ మూల్యం చెల్లించక తప్పదని ఈ ఘటన నిరూపించింది. కరిచింది పెంపుడు కుక్కే కదా అని నిర్లక్ష్యం చేసిన వివాహిత ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు తెలిసిన వివరాలు ప్రకారం... ఆలేరుకు చెందిన ఎలగందుల రాజు, జ్యోతి(40) దంపతులు తమతో పాటు ఓ కుక్కను పెంచుకుంటున్నారు. ఇటీవల పెంపుడు కుక్క జ్యోతిని కరిచింది. తాము పెంచుకున్న కుక్కే కదా అని వ్యాక్సిన్ తీసుకోకుండా ఆమె నిర్లక్ష్యం చేసింది. చివరకు అది జ్యోతి ప్రాణాలు కోల్పోయేలా చేసింది. కుక్క కాటుతో జ్యోతి ఆరోగ్య పరిస్థితి విషమించింది. చివరకు ఆమె కుక్క మాదిరి చేష్టలు చేస్తూ అరవడం మొదలుపెట్టింది. దీంతో కుటుంబసభ్యులు జ్యోతిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో... మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే చికిత్స పొందుతూ ఆమె సోమవారం మృతి చెందింది. రాజు, జ్యోతి దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇంటి కుక్కే కదా అని నిర్లక్ష్యం చేసి, సమయానికి వ్యాక్సిన్ తీసుకోకపోవడంతో... ఆరోగ్యం విషమించి జ్యోతి ప్రాణాలు కోల్పోయిందని వైద్యులు తెలిపారు. కుక్క కరిచిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. కుక్కలకు కోపమొచ్చినప్పుడు తక్షణమే కరవడమో, రక్కడమో చేస్తాయి. కుక్కల ఉద్రేకం మనకు ప్రమాదంగా మారవచ్చు. కుక్కకాటుకు గురైనప్పుడు ఆందోళన చెందకూడదు. కుక్క కరచినప్పుడు, తక్షణమే వైద్య సహాయం తీసుకోవాలి. గాయాలు తగ్గిపోయి పూర్తిగా మానేవరకు జాగ్రత్తలు తీసుకోవాలి. అంతేకాకుండా బాధితుడు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని, సురక్షితమైన ఆహారమే తీసుకోవాలి. కుక్కలు కరిచినప్పుడు పాటించవలసిన, పాటించకూడని విషయాలపై అవగాహన కలిగిఉండాలి. కుక్క కరిచిన తక్షణమే వైద్య సహాయం తీసుకోవాలి. కుక్క కాటు గురైనవారికి వెంటనే, కరిచిన చోట నీటితో లేదా ఆల్కహాల్ తో శుభ్రం చేయాలి. ఒకటి లేదా రెండు చుక్కల హైడ్రోజన్ పెరాక్సైడ్ లిక్విడ్ తో శుభ్రం చేయాలి. తీవ్ర గాయలైతే వెంటనే వైద్యుడి వద్దకు వెళ్లాలి. ఎందుకంటే లోతైన గాయాలకు చికిత్స అందించకుంటే ఇతర వ్యాధులు కూడా వ్యాపించే ప్రమాదం ఉంది. కుక్క కాటుకు గురైనప్పుడు చేయకూడని పనులను గురించి కూడా తెలుసుకోవడం తప్పనిసరి. నిర్లక్ష్యం పెనుప్రమాదానికి దారి తీస్తుంది. కుక్క కాటను విస్మరించకండి, ఎప్పుడు మరచిపోకూడని విషయం ఏమిటంటే కుక్క కాటు గాయాలను తేలికగా తీసుకోకూడదు. కుక్క కాటు గాయాలు చాలా ప్రమాదకరమైనవి. వెంటనే తగిన వైద్య సహాయం తీసుకోవాలి. ప్రథమ చికిత్స పొంది, వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలి. నిర్లక్ష్యం వహిస్తే ఒక్కొసారి ప్రాణాలకే ముప్పువాటిల్లుతుంది.

## ఏఐ యాంకర్లు ఎంట్రీ

### చక్కగా వార్తలు చదివేస్తున్న మాయ, సౌందర్య





తెలుగు మీడియా రంగంలోనూ ఏఐ యాంకర్ ఎంట్రీ ఇచ్చింది. బిగ్ టీవీ తెలుగులో తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాంకర్ మాయతో వార్తలు చదివించింది. కన్నడలోనూ సౌందర్య అనే ఏఐ యాంకర్ వార్తలు మొదలుపెట్టింది. రోజురోజుకూ టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుకుంది. టెలివిజన్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంచలనాలు సృష్టిస్తోంది. ఇటీవల ఒడిశాకు చెందిన ఓ మీడియా ఛానల్ ఏఐ యాంకర్ తో వార్తలు చదివించి...మీడియా రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఇప్పుడు తెలుగులోనూ ఏఐ యాంకర్ వచ్చేసింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఓ మీడియా ఛానల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాంకర్ మాయను సృష్టించారు. ఈ మాయ అచ్చం నిజమైన యాంకర్ లాగానే వార్తలు చదువుతూ అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. అంతర్జాతీయంగా పలు మీడియా ఛానల్స్ ఏఐ యాంకర్స్ తో వార్తలు చదవిస్తున్నాయి.

**తెలుగు మీడియాలో**

తెలుగులో బిగ్ టీవీ రూపొందించిన ఏఐ యాంకర్‌కు మాయ అని పేరుపెట్టారు. ఏఐ యాంకర్ మాయ తెలుగులో వార్తలు చాలా స్పష్టంగా చదువుతోంది. వార్తలు చదువుతోంది మీ మాయ... బ్రహ్మ మిమ్మల్ని పుట్టిస్తే టెక్నాలజీ నన్ను పుట్టిందంటూ... స్పష్టమైన భాషతో వార్తలు చదువేస్తోంది ఈ వర్చువల్ న్యూస్ యాంకర్. మామూలు న్యూస్ యాంకర్లకు పోటీగా... చాలా అద్భుతంగా వార్తలు చదివి వినిపిస్తోంది. ఈ ఏఐ యాంకర్ మాయను తెలుగులో స్పష్టంగా వార్తలు చదివేలా ప్రత్యేకంగా ప్రోగ్రామ్ చేసినట్లు బిగ్ టీవీ నిర్వాహకులు తెలిపారు. ఏఐ సాంకేతికపై మీడియా రంగంలో చర్చకు దారితీస్తుంది. ఏఐ యాంకర్ ప్రయోగం విజయవంతం అయితే టీవీ రంగంలో చాలా మంది ఉద్యోగాలు కోల్పోవాల్సి ఉంటుందని పలువురు అంటున్నారు. ఇప్పటికే నిరుద్యోగంతో ఇబ్బంది పడుతుంటే ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో మరింత నిరుద్యోగం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా టెలివిజన్ రంగంలో పని చేస్తున్న యాంకర్ల పై ఎక్కువ ప్రభావం ఉంటుందని నిపుణులు అంటున్నారు.

టీవీ యాంకర్ల స్థానాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆక్రమిస్తోంది. ఇటీవల ఒడిశా టీవీ ఛానెల్ OTV లీసా అనే ఏఐ న్యూస్ యాంకర్ వార్తలు చదివి అందరి దృష్టిని ఆకర్షించింది. ఇండియా టుడేతో సహా పలు వార్తా ఛానెల్‌లు ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ న్యూస్ యాంకర్‌లను పరిచయం చేశాయి. ఈ సందర్భంగా కర్నాటకలో సౌందర్య అనే ఏఐ యాంకర్ తో పవర్ టీవీ వార్తలను ప్రసారం చేసేందుకు ప్రయత్నించింది. దీని ద్వారా కన్నడిగులకు తొలి ఏఐ న్యూస్ యాంకర్ పరిచయం చేసింది. "హలో కన్నడిగులు, పవర్ టీవీకి స్వాగతం. నేను సౌందర్య, సౌత్ ఇండియాలో మొట్టమొదటి AI న్యూస్ యాంకర్. అంటే రోబో యాంకర్..." అని వార్తలు చదవడం ప్రారంభించిన తర్వాత, సౌందర్య ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ...మీడియా రంగానికి సంబంధించిన సమాచారాన్ని చదివింది. ఈ AI యాంకర్ తరచుగా కనురెప్పలు ఆడిస్తూ, కొన్ని ముఖ కవళికలతో వార్తలను చదవడం చూడవచ్చు.

## ఫ్యాషన్ డిజైనర్‌ను రూ. 1.38 లక్షలకు ముంచిన స్కామర్లు

**జయభేరి, న్యూఢిల్లీ :**



ఆన్‌లైన్ వేదికగా మోసాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. పోలీసులు, ప్రభుత్వం ప్రజల్ని ఎంతగా అప్రమత్తం చేస్తున్నా స్కామర్లు రోజుకో తరహాలో సైబర్ నేరాలతో చెలరేగుతున్నారు. ఇక తాజాగా అహ్మదాబాద్‌లో కొరియర్ డెలివరీ స్కామ్‌లో మోసపోయి ఓ మహిళ రూ. 1.38 లక్షలు పోగొట్టుకున్నారు. ఫ్యాషన్ డిజైనర్ మితిక్షా సేథ్ (25) తన పార్సిల్ రిసీవ్ చేసుకునేందుకు పంపిన లింక్‌ను క్లిక్ చేయడంతో భారీ మొత్తం కోల్పోయింది. పల్దిలోని ఓ టైలర్‌కు ఇచ్చిన క్లాత్ పీసులను కుట్టిన తర్వాత వచ్చే పార్సిల్ కోసం బాధితురాలు వేచిచూస్తోంది. డ్రెస్‌ల స్టిచ్చింగ్ పూర్తయిన వెంటనే ఆర్డర్‌ను డెలివరీ నిమిత్తం పంపామని ఆమెకు టైలర్ సమాచారం అందించాడు. రెండు మూడు రోజుల తర్వాత కూడా పార్సిల్ రాకపోవడంతో టైలర్ ఇచ్చిన వివరాల ఆధారంగా ఆమె పార్సిల్‌ను గూగుల్‌లో ట్రాక్ చేశారు. వెబ్‌సైట్‌లో పార్సిల్ ఆర్డర్‌ను ట్రాక్ చేసిన కొద్ది నిమిషాలకు ఆమెకు ఓ గుర్తుతెలియని వ్యక్తి నుంచి కాల్ వచ్చింది. తాను కొరియర్ కంపెనీ ఉద్యోగినని అతడు పరిచయం చేసుకున్నాడు. డెలివరీ ఫీజు చెల్లించగానే పార్సిల్ డెలివరీ అవుతుందని ఆ వ్యక్తి సేథ్‌ను నమ్మబలికాడు. పార్సిల్‌ను స్వీకరించేందుకు రూ. 5 చెల్లించాలని బాధితురాలిని కోరాడు. ఆపై పేమెంట్ చేసేందుకు కాలర్ ఆమెకు ఓ లింక్ పంపాడు. ఆ లింక్ ద్వారా బాధితురాలు రూ. 5 చెల్లించింది. పేమెంట్ పూర్తి అయిన తర్వాత అదనపు ఫీజు అంటూ మరో రూ. 5 పంపాలని కోరాడు. రెండవ లావాదేవీ తర్వాత ఇది ఆన్‌లైన్ ఫ్రాడ్ అని గుర్తించిన మహిళ తన బ్యాంక్ ఖాతాను డీయాక్టివేట్ చేసింది. మరికొద్ది రోజులు ట్రిప్‌లో ఉన్నందున మొబైల్ ఫోన్‌ను వాడలేదు. ఆపై కొద్ది రోజులకే తన బ్యాంక్ ఖాతాలో బ్యాలెన్స్ తగ్గినట్టు బాధితురాలు గుర్తించింది. బ్యాంక్ బ్రాంచ్‌ను సంప్రదించగా ఫ్రాడ్ జరిగిన తేదీల్లో ఆమె ఖాతా నుంచి నాలుగు లావాదేవీల ద్వారా మొత్తం రూ. 1.38 లక్షలు డెబిట్ అయినట్టు స్టేట్‌మెంట్‌లో గుర్తించింది. దీంతో మోసపోయానని గుర్తించిన బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## టెలిగ్రాం లింక్ క్లిక్... రూ. 9 లక్షలు మాయం




**జయభేరి, ముంబై :**

సైబర్ నేరాలపై పోలీసులు, ప్రభుత్వం ప్రజల్లో అవగాహన పెంచుతున్నా ఆన్‌లైన్ వేదికగా సైబర్ నేరగాళ్లు చెలరేగుతున్నారు. రోజుకో స్కామ్‌తో అమాయకుల నుంచి కేటుగాళ్లు అందినకాడికి దోచుకుంటున్నారు. లేటెస్ట్‌గా ముంబైకి చెందిన ఓ వ్యక్తి టెలిగ్రాం లింక్‌పై క్లిక్ చేయడంతో ఏకంగా రూ. 9.35 లక్షలు పోగొట్టుకున్న ఉదంతం వెలుగుచూసింది. బాధితుడిని గుర్తుతెలియని వ్యక్తి సంప్రదించి పార్ట్‌టైం జాబ్ ఆఫర్ పేరుతో ముగ్గులోకి లాగాడు. పనిచేసేందుకు నిందితుడు పంపిన లింక్‌ను క్లిక్ చేయగానే తన యూపీఐ ఐడీకి కనెక్ట్ అయిన బ్యాంక్ ఖాతా నుంచి డబ్బు పోగొట్టుకున్నాడు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముంబైలో ఫైనాన్షియల్ అడ్వైజర్‌గా పనిచేసే వ్యక్తి (40)కి నెల్సన్ మీడియా హెచ్‌ఆర్ ప్రతినిధిగా చెప్పుకున్న మహిళ నుంచి మెసేజ్ వచ్చింది. ఇంటి నుంచి పనిచేసే అవకాశం కల్పిస్తూ ప్రతి టాస్క్‌కు రూ. 130 సంపాదించవచ్చని ఆఫర్ ప్రతిపాదించింది. జాబ్‌లో భాగంగా హోటల్స్‌కు రేటింగ్ ఇచ్చేందుకు తాను పంపిన లింక్‌ను క్లిక్ చేయాలని కోరింది. బాధితుడు లింక్‌ను క్లిక్ చేయగానే అది టెలిగ్రాం యాప్ పేజ్‌లోకి వెళ్లి తన యూపీఐ ఐడీని ఎంటర్ చేయాలని కోరింది.

ఆపై టాస్క్ పూర్తిచేయగానే తన ఖాతాలో రూ. 150 జమ అవడంతో బాధితుడు స్కామర్లను పూర్తిగా నమ్మాడు. ఆపై ఇతర హోటల్స్‌కు రేటింగ్స్ ఇవ్వాలని కోరగా ఆయా టాస్క్‌లు పూర్తవగానే బాధితుడి ఖాతాలో రూ. 900 డిపాజిట్ అయ్యాయి. ఇక స్కామర్లు ప్రోత్సహించడంతో బాధితుడు రూ. 2000 ఇన్వెస్ట్ చేయగా కొద్ది గంటల్లోనే తన ఖాతాలో రూ. 2800 క్రెడిట్ అయ్యాయి. ఇక మరుసటి రోజు రూ. 7000. రూ. 45,000, రూ. 98,000 వస్తాయని మభ్యపెడుతూ మూడు టాస్క్‌లు అప్పగించారు. వారు చెప్పిన విధంగానే ఇన్వెస్ట్ చేయగా బాధితుడికి ఎలాంటి రిటన్స్ రాలేదు. తన డబ్బు తిరిగి రాలేదని బాధితుడు స్కామర్లను సంప్రదించగా గతంలో పెట్టుబడి పెట్టిన మొత్తం, లాభాలు కలిపి పెద్దమొత్తం అందుకునేందుకు రూ. 2 లక్షలు చెల్లించాలని కోరారు. అలా మొత్తం రూ. 9 లక్షల వరకూ వసూలు చేసినా తన డబ్బు వెనక్కురాకపోవడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

## ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య



లోన్ యాప్ కారణంగా ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన బెంగళూరు లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంజినీరింగ్ విద్యార్థి తేజస్ (22) లోన్ యాప్ ద్వారా రూ.46,000 రుణం తీసుకున్నాడు. తిరిగి చెల్లించే విషయంలో విఫలం కావడంతో యాప్ అధికారులు వేధింపులకు దిగారు. దీంతో వారి వేధింపులు తాలలేక తేజస్ తన జీవితానికి ముగింపు పలికాడు. మంగళవారం సాయంత్రం జాలహళ్లిలోని హెచ్ఎంటీ లే అవుట్ లోని తన ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై మృతుడి తండ్రి గోపీనాథ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తేజస్ ఏడాదిన్నరగా ఈ లోన్ యాప్ లను వినియోగిస్తున్నట్లు అతడి తండ్రి గోపీనాథ్ తెలిపారు. 20 రోజుల క్రితమే తనకు ఈ విషయం తెలిసిందని.. దీంతో ఈఎంఐ చెల్లించేందుకు కొంత డబ్బు సాయం చేసినట్లు చెప్పాడు. మంగళవారం కళాశాల లేకపోవడంతో ఇంట్లోనే ఉన్నాడని గోపీనాథ్ పేర్కొన్నాడు. తన కూతుర్ని ట్యూషన్ వద్ద దింపి వచ్చే సరికి జరగరాని ఘోరం జరిగిపోయిందని వాపోయాడు. విగతజీవిగా ఉన్న కుమారుడిని ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే తేజస్ చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. గోపీనాథ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. తాజా ఘటనతో పోలీసులు నగరంలో పెరుగుతున్న లోన్ యాప్ మోసాల పై ప్రత్యేక దృష్టి పెట్టారు. సులభంగా లభించే రుణాల కోసం ప్రజలు ఆశపడి మోసపోవద్దని హెచ్చరిస్తున్నారు. అనధికారిక యాప్ లను డౌన్ లోడ్ చేయడం, తెలియని లింక్ లను యాక్సెస్ చేయడం వంటివి చేయొద్దని సూచిస్తున్నారు.



## 72 బైక్‌లు, 21 ఆటోలు సీజ్

**జయభేరి, నిజామాబాద్ :**

నిజామాబాద్ టౌన్‌వి పోలీస్ స్టేషన్ పరిధిలోని భారతి రాణి కాలనీలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం చేపట్టారు. సరైన పత్రాలు లేకుండా తిరుగుతున్న 72 ద్విచక్ర వాహనాలు, 21 ఆటో రిక్షాలు, ఐదు కార్లను పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, బయటకు వెళ్లినప్పుడు తమ వెంట వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ తీసుకెళ్లాలని పోలీసులు సూచించారు. అలాగే ఎవరికైనా ఇండ్లు అద్దెకు ఇచ్చేముందు సరైన పత్రాలు ఉన్నాయో లేదో ధృవీకరించుకున్న తర్వాతనే ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే నేరాలు అదుపులో ఉంటాయన్నారు. నేరరహిత సమాజం కోసం అందరు పాటుపడాలన్నారు. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని, నేరాల కట్టడికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వారు సూచించారు.

## మంచిర్యాల జిల్లాలో దారుణం..

**జయభేరి, మంచిర్యాల :**



చికెన్ వండలేదని భార్యను భర్త హతమార్చాడు. ఈ ఘటన మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు మండలంలోని కిష్టంపేట గ్రామంలో వెలుగు చూసింది. నిన్న రాత్రి భర్త గాలిపెల్లి పోశం(50) చికెన్ తీసుకురాగా, భార్య వండలేదు. దీంతో భార్యాభర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఇంట్లో నిద్రిస్తున్న భార్య శంకరమ్మపై పోశం గురువారం ఉదయం గొడ్డలితో దాడి చేశాడు. విచక్షణారహితంగా నరికి చంపాడు. అనంతరం పోశం పరారీ అయ్యాడు. స్థానికులు అందించిన సమాచారంతో ఘటనాస్థలానికి పోలీసులు చేసుకుని, మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం గాలిస్తున్నారు.

# వరల్డ్ కప్ షెడ్యూల్ అప్‌డేట్..

## శ్రీలంక, నెదర్లాండ్స్ తొలి పోరు ఈ జట్లతోనే..?

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ వరల్డ్ కప్ అప్‌డేటెడ్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. శ్రీలంక, నెదర్లాండ్స్ జట్లు వలర్డ్ కప్ టోర్నీకి అర్హత సాధించడంతో సవరణలతో కూడిన షెడ్యూల్‌ను ఈరోజు ప్రకటించింది. అక్టోబర్ 7న శ్రీలంక జట్టు తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను ఢీ కొట్టనుంది. నవంబర్ 9న లంక ఆఖరి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో తలపడనుంది. మరోవైపు నెదర్లాండ్స్ జట్టు అక్టోబర్ 6న తమ తొలి పోరులో పాకిస్థాన్‌ను ఎదుర్కోనుంది.

జింబాబ్వే వేదికగా జరిగిన వరల్డ్ కప్ క్వాలిఫయర్స్ పోటీల్లో అదరగొట్టిన శ్రీలంక, నెదర్లాండ్స్ ఆఖరి రెండు బెర్తులను దక్కించుకున్న విషయం తెలిసిందే. ఫైనల్లో లంక 128 పరుగుల తేడాతో నెదర్లాండ్స్‌ను చిత్తు చేసి వరల్డ్ కప్ క్వాలిఫయర్ చాంపియన్‌గా నిలిచింది. రెండుసార్లు చాంపియన్ వెస్టిండీస్ అనూహ్యంగా టోర్నీ నుంచి నిష్క్రమించి క్రికెట్ ప్రపంచాన్ని షాక్‌కు గురి చేసింది. ఈ ఏడాది వన్డే వరల్డ్ కప్ అక్టోబర్ 5న భారత గడ్డపై మొదలవ్వనుంది. ఆరంభ పోరులో 2019 ఫైనలిస్టులు న్యూజిలాండ్, ఇంగ్లండ్ తలపడనున్నాయి. భారత్, పాకిస్థాన్ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా అక్టోబర్ 15న జరగనుంది. నవంబర్ 19న ఫైనల్ ఫైట్ ఉంది. ఈ ఏడాది వరల్డ్ కప్ ప్రత్యేకత ఏంటంటే..? ఫైనల్‌తో పాటు సెమీ ఫైనల్ మ్యాచ్‌లకు ఐసీసీ రిజర్వ్ డే ను కేటాయించింది. ఈ టోర్నీలో మొత్తం 10 జట్లు పాల్గొంటున్నాయి.



**అహ్మదాబాద్‌లో తలపడనున్న భారత్, పాక్ జట్లు**

అయితే.. దాయాది పాకిస్థాన్ జట్టు భారత్‌కు రావడంపై ఇంకా సందిగ్ధత నెలకొంది. పాక్ జట్టుకు ఆ దేశ క్రికెట్ బోర్డు అనుమతి ఇవ్వక పోవడమే అందుకు కారణం. అయితే.. ఈ మెగా టోర్నమెంట్‌లో పాక్ ఆడడంపై మరికొన్ని రోజుల్లోనే క్లారిటీ రానుంది. మరోవైపు సొంతగడ్డపై జరుగుతున్న వరల్డ్ కప్‌లో టీమిండియా ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. 2011లో ఎంఎస్ ధోనీ సారథ్యంలో చాంపియన్‌గా నిలిచిన భారత జట్టు ఈసారి ట్రోఫీపై కన్నేసింది.

# యశస్వి జైస్వాల్ అద్భుత సెంచరీ..


## అరంగేట్రంలోనే అదుర్స్.. రోహిత్ కూడా శతకం




టీమిండియా తరఫున బరిలోకి దిగిన తొలి టెస్టులోనే యువ స్టార్ యశస్వి జైస్వాల్ శతకంతో అదరగొట్టాడు. అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంటున్నాడు. భారత యువ సంచలన బ్యాట్స్‌మన్ యశస్వి జైస్వాల్.. అరంగేట్రంలోనే అదరగొట్టాడు. టీమిండియా తరఫున బరిలోకి దిగిన తొలి మ్యాచ్‌లోనే శతకంతో చెలరేగాడు. వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో చెలరేగాడు టీమిండియా యంగ్ తరంగ్ యశస్వి (244 బంతుల్లో 116 పరుగులు నాటౌట్; 12 ఫోర్లు). డొమినికా వేదికగా జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజైన నేడు జైస్వాల్‌తో పాటు కెప్టెన్ రోహిత్ శర్మ (221 బంతుల్లో 103 పరుగులు; 10 ఫోర్లు, 2 సిక్సర్లు) కూడా శతకంతో అదరగొట్టాడు. అయితే, ఆ తర్వాత రోహిత్, శుభ్‌మన్ గిల్ (6) వెనువెంటనే ఔటయ్యారు. దీంతో రెండో రోజు రెండో సెషన్ ముగిసే సరికి భారత్ 81 ఓవర్లలో రెండు వికెట్లకు 245 పరుగులు చేసింది. 95 పరుగుల ఆధిక్యంతో బ్యాటింగ్ కొనసాగిస్తోంది. జైస్వాల్, విరాట్ కోహ్లీ (4 నాటౌట్) బ్యాటింగ్ కంటిన్యూ చేస్తున్నారు. రెండో రోజు ఆట ఇంకా 32 ఓవర్లు మిగిలి ఉండటంతో భారత్ భారీ ఆధిక్యం దిశగా ముందుకు వెళుతోంది. 80 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో టీమిండియా రెండో రోజు ఆటను మొదలుపెట్టింది. ఓపెనర్లు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ నిలకడగా ఆడుతూ పరుగులు రాబట్టారు. ఆచితూచి ఆడుతూనే వీలైనప్పుడల్లా బౌండరీలు బాదారు. వెస్టిండీస్ బౌలర్లకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా ఆడారు. ఈ క్రమంలో 104 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు యశస్వి జైస్వాల్. కెప్టెన్ రోహిత్ శర్మ కూడా 106 బంతుల్లో అర్ధ శకతం చేశాడు. దీంతో లంచ్ విరామ సమయానికి వికెట్ కోల్పోకుండా 146 పరుగులు చేసింది టీమిండియా. లంచ్ తర్వాత కూడా భారత ఓపెనర్లు అదే జోరు కొనసాగించారు. ఆతిథ్య విండీస్ బౌలర్లకు చెమటలు పట్టించారు. దీంతో వికెట్ కోల్పోకుండానే ఆధిక్యంలోకి దూసుకొచ్చింది భారత్. వేగం పెంచిన యశస్వి జైస్వాల్ 215 బంతుల్లో శతకం చేశాడు. అరంగేట్రంలోనే అదరొగొట్టాడు. సెంచరీ తర్వాత సంబరాలు చేసుకున్నాడు. అరంగేట్ర టెస్టులోనే సెంచరీ చేసిన 17వ భారత బ్యాట్స్‌మన్‌గా యశస్వి నిలిచాడు. ఇక ఆ తర్వాత రోహిత్ శర్మ కూడా 220 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. టెస్టుల్లో రోహిత్‌కు ఇది పదో శతకం. అయితే, కాసేపటికే విండీస్ బౌలర్ అతనాజే బౌలింగ్‌లో హిట్‌మ్యాన్ ఔటయ్యాడు. బ్యాటింగ్ ఆర్డర్ మూడో స్థానంలో వచ్చిన శుభ్‌మన్ గిల్ (6).. వారికన్ బౌలింగ్ ఔటై త్వరగా పెవిలియన్ చేరాడు. అనంతరం క్రీజులోకి వచ్చాడు విరాట్. తొలి రోజు బ్యాటింగ్ చేసిన ఆతిథ్య వెస్టిండీస్ 150 పరుగులకే కుప్పకూలింది. భారత స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్ అయిదు, రవీంద్ర జడేజా మూడు వికెట్లు తీశారు. భారత స్పిన్నర్ల ధాటికి విండీస్ బ్యాటర్లు నిలువలేకపోయారు. డెబ్యూటంట్ అలిక్ అతనాజే (47) మినహా వెస్టిండీస్‌లో ఏ బ్యాటర్ రాణించలేకపోయారు.

# రిటైర్మెంట్‌పై హింట్ ఇచ్చిన ఫుట్‌బాల్ స్టార్ మెస్సీ

అర్జెంటీనా ఫుల్‌బాల్ స్టార్ లియోనెల్ మెస్సీ.. తన రిటైర్మెంట్‌పై బిగ్ హింట్ ఇచ్చాడు. అర్జెంటీనా జాతీయ ఫుట్‌బాల్ జట్టుకు వీడ్కోలు పలికే విషయంపై తాజాగా మాట్లాడాడు. 2022 ఫిఫా ప్రపంచకప్‌లో అర్జెంటీనాను గెలిపించి.. తొలిసారి విశ్వటోర్నీ టైటిల్‌ను అందుకున్నాడు మెస్సీ. కాగా, లీగ్ ఫుట్‌బాల్‌లో తాను ఇంటర్ మియామీ ఫుట్‌బాల్ క్లబ్‌కు మారనున్నట్టు మెస్సీ ఇటీవల ప్రకటించాడు. జూలై 16న ఇంటర్ మియామీతో చేరనున్నాడు. అయితే, ఇంతలోనే అర్జెంటీనా జట్టు నుంచి తన రిటైర్మెంట్‌పై ఎదురైన ప్రశ్నపై మాట్లాడాడు మెస్సీ. అర్జెంటీనా టీమ్‌కు రిటైర్మెంట్ ఇస్తావా అని ఎక్సిక్యుయెల్ పలాసియోస్ అడిగిన ప్రశ్నకు లియోనెల్ మెస్సీ స్పందించాడు. రిటైర్మెంట్‌పై హింట్ ఇచ్చాడు. "నిజం చెప్పాలంటే.. ఎప్పటి వరకు ఆడతానో నాకే తెలియదు. జరగాల్సిన సమయంలో జరుగుతుంది. తాజాగా అంతా సాధించేశా. ఇక ఎంజాయ్ చేయడం మాత్రమే మిగిలింది. ఆ సందర్భం ఎప్పుడు వస్తుందో దేవుడే చెప్పాలి. లాజికల్‌గా చెప్పాలంటే.. నా వయసు కారణంగా.. అది (రిటైర్మెంట్) త్వరలోనే ఉంటుంది. అయితే, అందుకు సరైన సమయం ఏదో కచ్చితంగా నాకు



తెలియదు" అని 36 ఏళ్ల మెస్సీ చెప్పాడు. అంటే త్వరలోనే అర్జెంటీనా టీమ్‌కు గుడ్‌బై చెబుతాననేలా మాట్లాడాడు. "జాతీయ జట్టు తరఫున కఠిన సమయాన్ని మేం దాటుకొని వచ్చాం. అయితే, ప్రపంచకప్, కోపా అమెరికా చాంపియన్లుగా నిలిచాం. ఇక ఇది ఎంజాయ్ చేసే సమయం" అని మెస్సీ అన్నాడు. అర్జెంటీనా జట్టు తరఫున ప్రపంచకప్ గెలువాలన్న మెస్సీ కల 2022లో సాకారమైంది. అదే ఏడాది కోపా అమెరికా చాంపియన్‌గా అర్జెంటీనా అవతరించింది. అర్జెంటీనా తరఫున తన కెరీర్లో 103 గోల్స్ చేశాడు లియోనెల్ మెస్సీ. క్లబ్ కెరీర్లో ఏకంగా 700కు పైగా గోల్స్ చేశాడు. 2026 ఫిఫా ప్రపంచకప్‌లో లియోనెల్ మెస్సీ ఆడడని కొంతకాలంగా వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు మెస్సీ కూడా అవే సంకేతాలు ఇచ్చాడు. కాగా, ఇంటర్ మియామీ ఫుట్‌బాల్ క్లబ్ తరఫున మెస్సీ త్వరలోనే బరిలోకి దిగనున్నాడు.



## గంగూలీ షర్ట్ విప్పిన వేళ..
## ఆ చారిత్రక విజయానికి 21 ఏళ్లు

జులై 13, 2002.. ఇండియన్ క్రికెట్ అభిమానులు అంత త్వరగా ఈ తేదీని మరచిపోరు. ప్రతిష్టాత్మక లార్డ్స్ బాల్కనీలో షర్ట్ విప్పి మరీ అప్పటి కెప్టెన్ సౌరవ్ గంగూలీ సంబరాలు చేసుకున్న సీన్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. దిగ్గజాలంతా చేతులెత్తేసిన వేళ.. అప్పుడప్పుడే జట్టులోకి వచ్చిన యువరాజ్ సింగ్, మహ్మద్ కైఫ్ అనే యువకులు ఓ చారిత్రక విజయాన్ని సాధించి పెట్టారు. నాసిర్ హుస్సేన్ కెప్టెన్సీలోని ఇంగ్లండ్ టీమ్ కు గర్వభంగం చేసిన విజయం అది. అసాధ్యమనుకున్న గెలుపు సాధ్యమైంది. ఓ రకంగా ఇండియన్ క్రికెట్ దశ దిశను మార్చేసిన విజయం. ఇండియా, ఇంగ్లండ్, శ్రీలంక మధ్య జరిగిన ఆ ట్రై సిరీస్ లో అంతమంగా విజయం ఇండియా తలుపు తట్టింది. 2002, జులై 13న జరిగిన ఫైనల్లో ఇంగ్లండ్ ను ఓడించి ఇండియా నాట్‌వెస్ట్ ట్రోఫీ గెలుచుకుంది. అప్పట్లో ఇండియన్ క్రికెట్ అంతా సచిన్, ద్రవిడ్, గంగూలీ చుట్టూనే తిరుగుతోంది. అలాంటి సమయంలో యువరాజ్, మహ్మద్ కైఫ్ అనే ఇద్దరు కుర్రాళ్లు అసాధ్యమనుకున్న విజయాన్ని సాధించి పెట్టి రాత్రికి రాత్రే హీరోలైపోయారు. ఆ నాట్‌వెస్ట్ ట్రోఫీ ఫైనల్లో 326 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇండియా 146 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. అప్పటికే సెహ్వాగ్, గంగూలీ, సచిన్, ద్రవిడ్ పెవిలియన్ చేరారు. సచిన్ ఐదో వికెట్ గా ఔటవగానే ఇండియాలోని టీవీలన్నీ ఆఫ్ అయ్యాయి. కానీ కాసేపటి తర్వాత చూస్తే అద్భుతమే జరిగింది. ఆరో వికెట్ కు యువరాజ్, కైఫ్ 106 బంతుల్లోనే 120 పరుగులు జోడించి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశారు. యువీ 63 బంతుల్లో 69 పరుగులు చేసి ఔటైనా.. కైఫ్ మాత్రం చివరి దాకా క్రీజులో ఉండి గెలిపించాడు. టీ20 క్రికెట్ లేని ఆ సమయంలోనే చివరి 20 ఓవర్లలో ఓవర్ కు దాదాపు 8 పరుగుల చొప్పున రన్స్ చేసి అంత భారీ స్కోరును ఛేదించడం అంటే మాటలు కాదు. చివరికి ఇండియా 3 బంతులు మిగిలి ఉండగా 2 వికెట్లతో గెలిచింది. కైఫ్ 75 బంతుల్లో 87 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అప్పటికే అండర్ 19 వరల్డ్ కప్ గెలిచిన ఈ ఇద్దరూ ఇండియన్ టీమ్‌లోనూ హీరోలుగా మిగిలిపోయారు. ఈ విజయం తర్వాత కెప్టెన్ గంగూలీ లార్డ్స్ బాల్కనీలో షర్ట్ విప్పి సంబరాలు చేసుకున్న వీడియో, ఫొటోలు కొన్నాళ్ల పాటు క్రికెట్ అభిమానుల మదిలో అలా మిగిలిపోయాయి.



## తండ్రీకొడులను ఔట్ చేసిన రికార్డు సొంతం

వెస్టిండీస్ తో జరుగుతున్న తొలి టెస్ట్ తొలి రోజు ఆటలో ఐదు వికెట్లు తీయడం ద్వారా టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ పలు అరుదైన రికార్డులను తన పేరిట రాసుకున్నాడు. అందులో తండ్రీకొడుకులను ఔట్ చేసిన రికార్డు కూడా ఒకటి. టెస్ట్ క్రికెట్ లో ఈ ఘనత సాధించిన ఐదో బౌలర్ అశ్విన్ కావడం విశేషం. తొలి రోజు విండీస్ ఓపెనర్ తాగ్‌నారాయణ్ చంద్రపాల్ ను ఔట్ చేయడం ద్వారా అశ్విన్ ఈ అరుదైన రికార్డును తన పేరిట రాసుకున్నాడు. ఈ చంద్రపాల్ ఒకప్పటి విండీస్ లెజెండరీ బ్యాటర్ శివనారాయణ్ చంద్రపాల్ తనయుడే కావడం విశేషం. 12 ఏళ్ల కిందట న్యూఢిల్లీలో తాను ఆడిన తొలి టెస్టులోనే ఆ సీనియర్ చంద్రపాల్ ను అశ్విన్ ఔట్ చేశాడు. టెస్ట్ క్రికెట్ లో ఇలా ఒకే బౌలర్ తండ్రీకొడులను ఔట్ చేసిన సందర్భాలు మొత్తం ఐదు ఉన్నాయి. అందులో మూడుసార్లు ఈ సీనియర్, జూనియర్ చంద్రపాల్‌ల వికెట్లే ఆయా బౌలర్లు తీశారు. అశ్విన్ కంటే ముందు ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్, సౌతాఫ్రికా స్పిన్నర్ సిమోన్ హార్మర్ కూడా ఈ తండ్రీ కొడుకులను ఔట్ చేసిన ఘనతను సొంతం చేసుకున్నారు. సీనియర్ చంద్రపాల్ సుదీర్ఘ టెస్ట్ కెరీర్ దీనికి కారణంగా చెప్పొచ్చు. 1994లో తన టెస్ట్ కెరీర్ మొదలుపెట్టిన చంద్రపాల్.. 2015 వరకూ ఆడటం విశేషం. విండీస్ తరఫున అతడు 164 టెస్టుల్లో 11867 రన్స్ చేశాడు. ఇక అతని కొడుకు తాగ్‌నారాయణ్ చంద్రపాల్ గతేడాదే టెస్ట్ కెరీర్ ప్రారంభించాడు. దీంతో ఈ ముగ్గురు బౌలర్లకు టెస్టుల్లో ఈ తండ్రీకొడుకులను ఔట్ చేసిన ఘనత దక్కింది.

## విఫలమైన భారత బ్యాటర్లు..

భారత మహిళల జట్టుకు బంగ్లాదేశ్ చేతిలో ఓటమి ఎదురైంది. మిర్పూర్ వేదికగా నేడు (జూలై 13) జరిగిన మూడో టీ20లో టీమిండియా నాలుగు వికెట్ల తేడాతో ఆతిథ్య బంగ్లా చేతిలో పరాజయం పాలైంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (41 బంతుల్లో 40 పరుగులు; 3 ఫోర్లు, ఓ సిక్సర్), జెమీమా రోడ్రిగ్స్ (26 బంతుల్లో 28 పరుగులు) మినహా మిగిలిన భారత బ్యాటర్లు విఫలమవడటంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 102 పరుగులు మాత్రమే చేయగలిగింది. బంగ్లా బౌలర్లలో రబెయా ఖాన్ మూడు, సుల్తానా ఖాతూన్ రెండు వికెట్లతో రాణించారు. ఈ స్వల్ప లక్ష్యాన్ని బంగ్లాదేశ్ 18.2 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించింది. బంగ్లా ఓపెనర్ షమీమా సుల్తానా (42) అదరగొట్టింది. భారత బౌలర్లలో మిన్నూ మణి, దేవిక వైద్య చెరో రెండు వికెట్లు తీశారు. కాగా, మూడు టీ20ల సిరీస్‌లో తొలి రెండు గెలిచిన భారత్.. ఈ మూడో మ్యాచ్ ఓడింది. దీంతో 21తో సిరీస్ మాత్రం టీమిండియా కైవసం అయింది. మ్యాచ్ ఎలా సాగిందంటే..

టాస్ గెలిచిన భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ తొలుత బ్యాటింగ్ ఎంపిక చేసుకుంది. భారత ఓపెనర్ స్మృతి మంధన (1) రెండో ఓవర్ తొలి బంతికే ఔటై నిరాశపరిచింది. యువ డ్యాషింగ్ బ్యాటర్ షెఫాలీ వర్మ కూడా (11) ఎక్కువ సేపు నిలువలేకపోయింది. అయితే, ఆ తర్వాత హర్మన్ ప్రీత్, జెమీమా రోడ్రిగ్స్ నిలకడగా ఆడారు. వీలు దొరికినప్పుడల్లా బౌండరీలు బాదుతూ ముందుకు సాగారు. మూడో వికెట్‌కు 45 పరుగులు జోడించారు. అయితే, బంగ్లా స్పిన్నర్ అక్తెర్ బౌలింగ్‌లో జెమీమా స్టంపౌట్ అయింది. ఆ తర్వాత కాసేపు ఆచితూచి ఆడిన హర్మన్ ప్రీత్ కూడా 17వ ఓవర్లో స్టంపౌట్‌గా వెనుదిరిగింది. యక్షితా బిస్త్ (12), అమన్‌జోత్ కౌర్ (2) సహా ఆ తర్వాత బ్యాటర్లు ఎవరూ రాణించలేకపోవటంతో టీమిండియా 20 ఓవర్లలో 9 వికెట్లకు 102 పరుగులకే పరిమితమైంది. స్వల్ప లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ ఓపెనర్ షమీమా సుల్తానా నిలకడగా ఆడింది. శాంతి రాణి (10), దిలారా అక్తెర్(1)ను భారత బౌలర్ మిన్ను మణి త్వరగానే ఔట్ చేసినా మరో ఎండ్‌లో సుల్తానా దాటిగా ఆడింది. నిగర్ సుల్తానా (14) కాసేపు నిలకడగా ఆడి వైద్య బౌలింగ్‌లో ఔటైంది. 17వ ఓవర్లో సుల్తానా రనౌట్ కావటంతో భారత ఆశలు చిగురించాయి. అయితే నహిదా అక్తెర్ (10 నాటౌట్), రితూ మోనీ (7 నాటౌట్) చివరి వరకు ఆడి.. బంగ్లాను విజయతీరానికి చేర్చారు. 18.2 ఓవర్ల ఆరు వికెట్లకు 103 పరుగులు చేసిన బంగ్లాదేశ్ గెలిచింది. భారత్, బంగ్లాదేశ్ మధ్య మూడు వన్డేల సిరీస్ జూలై 16న మొదలుకానుంది.

# టైట్ ఫిట్ లో దేవర బ్యూటీ వయ్యారాలు..!



దివంగత నటి అందాల తార శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్. తల్లి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని జాన్వీ కూడా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఇప్పటి వరకు ఆమె బాలీవుడ్ లో చాలా సినిమాల్లో నటించినప్పటికీ అనుకున్నంత హిట్ లభించలేదు. దీంతో తన ఫోకస్ మొత్తం దక్షిణాదిపై పెట్టింది. ఆమె దేవర మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయ్యింది. తెలుగులో మొదటి సినిమానే ఆమె స్టార్ హీరో ఎన్టీఆర్ తో చేస్తుండటం విశేషం. ప్రస్తుతం జాన్వీ ఆశలన్నీ ఈ మూవీపైనే ఉన్నాయి. ఈ సినిమా విడుదలకు ముందే జాన్వీ కి ఆఫర్లు క్యూలు కడుతన్నట్లు తెలుస్తోంది. ఈ మూవీ హిట్ కొట్టిన తర్వాతే తెలుగులో మరో సినిమా ఎంచుకోవాలని భావిస్తోందని సమాచారం. తాజాగా కూడా ఈ బ్యూటీ కొన్ని ఫోటోలు షేర్ చేసింది. బ్లాక్ కలర్ డ్రెస్ లో మెరిసింది. ఈ టైట్ ఫిట్ డ్రెస్ లో వయ్యారాలు పోతూ ఫోటోలకు ఫోజులు ఇవ్వడం విశేషం. ఇప్పుడు ఈ ఫోటోలు ఆమె అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఇదిలా ఉండగా మరో వైపు ఈ బ్యూటీ తమిళంలోనూ అడుగుపెట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఓ సినిమా ఒకే అయినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.బ్యాలెన్స్డ్ గా అటు తెలుగులోనూ ఇటు తమిళంలోనూ తన కెరీర్ ని కంటిన్యూ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. వరసగా రెండు హిట్లు పడితే ఇక దక్షిణాదిన జాన్వీ కెరీర్ కి ఎలాంటి డోకా లేదనే చెప్పొచ్చు.



# అల్లు అర్జున్‌ను కలుస్తున్న బేబి


టాలీవుడ్ హీరో ఆనంద్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం బేబి. హృదయ కాలేయం ఫేం సాయిరాజేశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. వైష్ణవి చైతన్య ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. విరాజ్ అశ్విన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. బేబి జులై 14న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉంది. ప్రమోషనల్ ఈవెంట్‌లో బేబిలో వచ్చే సాంగ్ పాడింది వైష్ణవి చైతన్య. ఇప్పుడీ వీడియో నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. మరికొన్ని గంటల్లో ప్రీమియర్ షోలు పడబోతున్న నేపథ్యంలో బేబి సెన్సార్ అప్‌డేట్ కూడా వచ్చేసింది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు క్లీన్ యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. బేబి సినిమాను అల్లు అర్జున్‌కు చూపిస్తాం. ప్రస్తుతం ఆయన అందుబాటులో లేరు. అల్లు అర్జున్‌ను కలిసిన తర్వాత బేబి గురించి చర్చిస్తాం. ఆయనకు సాంగ్స్‌తోపాటు ట్రైలర్ బాగా నచ్చింది. మ్యూజిక్ డైరెక్టర్‌ను అభినందించారని చెప్పుకొచ్చారు నిర్మాత ఎస్‌కేఎన్. కొన్ని గంటల్లో పెయిడ్ ప్రీమియర్స్ ఉండబోతున్నాయి. రేపు సినిమా విడుదలవుతుంది. కొంచెం నర్వస్‌గా, ఆందోళనగా ఉంది. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నానని డైరెక్టర్ సాయి రాజేశ్ ట్వీట్ చేశాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన సాంగ్స్ మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటున్నాయి. బేబి టీజర్, ట్రైలర్ కు మంచి స్పందన వస్తోంది. ఆనంద్ దేవర కొండ, వైష్ణవి చైతన్య మధ్య చిన్ననాటి ప్రేమ, ఆ తర్వాత వైష్ణవి కాలేజ్ స్టడీస్ కోసం టౌన్‌కు రావడం, అక్కడ విరాజ్ అశ్విన్ పరిచయం కావడం.. ఆ తర్వాత ముగ్గురు మధ్య ఎలాంటి ట్రయాంగిల్ లవ్ ట్రాక్ నడిచిందనే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు ట్రైలర్‌తో క్లారిటీ ఇచ్చాడు. ఫ్రెష్ ఫీల్ అందించేలా నవతరం ట్రయాంగిల్ ప్రేమకథతో బేబి సాగనుంది. బేబి నుంచి ఇప్పటికే విడుదల చేసిన ఓ రెండు మేఘాలియా, దేవరాజా పాటలు నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతున్నాయి. బేబి టీజర్ కూడా సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. బేబి చిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్‌కేఎన్ నిర్మిస్తున్నారు. ఆనంద్ దేవరకొండ దీంతోపాటు గమ్ గమ్ గణేశాలో కూడా నటిస్తున్నాడు.

# కశ్మీర్‌లో నేచర్‌ను ఎంజాయ్ చేస్తున్న నేచురల్ బ్యూటీ



అగ్ర కథానాయిక సాయిపల్లవి లో ఆధ్యాత్మిక భావాలు ఎక్కువ. ప్రకృతి ఒడిలో సేదతీరడం తనకెంతో ఇష్టమని అనేక సందర్భాల్లో చెప్పిందీ భామ. శివకార్తికేయన్ తో సాయిపల్లవి జోడీగా నటిస్తున్న తాజా చిత్రం ఇటీవలే కశ్మీర్‌లో ఓ షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా అక్కడి సుందరమైన ప్రదేశాల్లో విహరిస్తూ వివిధ ఆలయాలను దర్శించుకొని పూజలు నిర్వహించింది సాయిపల్లవి. తన కశ్మీర్ విహారానికి సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అభిమానులతో పంచుకుంది. 'ప్రస్తుతం నేను ప్రశాంతమైన మానసిక స్థితిని అనుభవిస్తున్నా' అంటూ ఆ ఫొటోలకు క్యాప్షన్‌ను జత చేసింది. ప్రస్తుతం సినిమాల ఎంపికలో చాలా సెలెక్టివ్‌గా ఉంటున్నది సాయిపల్లవి. తెలుగులో 'విరాట పర్వం' తర్వాత మరే చిత్రాన్ని అంగీకరించలేదు.

# విజయ్ దేవరకొండ వైవాహిక జీవితం ఇలా ఉండాలి!




వివాహంపై ఒక్కో సెలబ్రిటీ అభిప్రాయం ఒక్కోలా ఉంటుంది. పెళ్లి వద్దని కొందరనుకుంటే? వివాహ బంధం వద్దనుకుంటే? ఎలా అనుకునే వాళ్లు మరికొంత మంది. ఇక పెళ్లి తర్వాత జీవితం ఎలా ఉండాలి? అన్నది చేసుకునే వాళ్లకి ఓ ఐడియా ఉంటుంది. ఇలా బాగుంటుందని చాలా కలలే కంటారు. 'గీతగోవిందం'లో హీరో భార్య అంటే ఇలా ఉండాలి అని ఓ పాత కాలపు ఐడియాని సింపుల్ గా ఓ పాటలో హైలైట్ చేసారు. మరి ఆ హీరో రియల్ లైఫ్ పెళ్లి తర్వాత ఎలా ఉండాలి? అంటే దాని గురించి ఎంతో చక్కగా వర్ణించే ప్రయత్నం చేసాడు. విజయ్ దేరకొండ సమంత జంటగా నటిస్తోన్న 'ఖుషీ' త్వరలో రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. ఇందులో ఆరాధ్య అంటూ సాగే పాటని రిలీజ్ చేసారు. ఈ పాటలో తన వైవాహిక జీవితం అందంగా ఉండాలని విజయ్ అభిప్రాయపడ్డాడు. 'ఖుషీ'లో నాకు ఇష్టమైన పాటల్లో ఆరాధ్య ఒకటి. వివాహం చేసుకున్న తర్వాత సంవత్సరం పాటు జంట ఎలా ఉండాలో ఆ పాటలో చూపించారు. ఎంతో అద్భుతంగా సాగే ఈ పాటలో భార్యభర్తల మధ్య ఉండే అనుబంధాన్ని అందంగా చిత్రీకరించారు. నేను ఇంకా పెళ్లి చేసుకోలేదు. కానీ భవిష్యత్ లో నా వైవాహిక జీవితం ఈ పాటలో ఉన్నట్లే ఉండాలని కోరుకుంటున్నా. అలా ఉంటే జీవితం ఎంతో సంతోషంగా ఉంటుంది' అని అన్నారు. మొత్తానికి విజయ్ దేవరకొండకి కాబోయే భార్య ఎలా ఉండాలో? ఈ పాట ద్వారా చెప్పకనే చెప్పాడు. వివాహం చేసుకునే అమ్మాయిలో రీల్ సమంత లో ఉన్న లక్షణాలన్ని రియల్ వైఫ్ లో కనిపించాలని విజయ్ ఎంతగానో ఆశపడుతున్నాడు. మరి యంగ్ హీరోకి అలాంటి వైఫ్ దొరకాలని ఆశిద్దాం. సమంతవిజయ్ జంట తెరపై ఎంతో అందంగా కనిపిస్తోన్న సంగతి తెలిసిందే. సినిమాలో ఇద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య భర్తల పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన మెలోడీ పాటలతో సినిమాపై అంచనాలు భారీ పెరిగిపోతున్నాయి. శివ నిర్వాణ మార్క్ లవ్ బుల్ చిత్రంగా నిలుస్తుందని అభిమానులు కాన్ఫిడెంట్ గా ఉన్నారు.

# దిల్ రాజు అల్లు అరవింద్... పరశురామ్ పంచాయితీ సెట్టా?



ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్ దిల్ రాజు .. కొన్ని రోజుల క్రితం దర్శకుడు పరశురామ్ విషయంలో ఈ ఇద్దరి పేర్లు తెలుగు సినీ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా నిలిచాయి. విజయ్ దేవరకొండ పరశురామ్ కాంబినేషన్ లో సినిమా ప్రకటించినప్పుడు.. ఈ స్టార్ ప్రొడ్యూసర్స్ మధ్య గట్టిగానే మనస్పర్థలు వచ్చాయి. అయితే ఇప్పుడు వీరిద్దరు మళ్లీ ఒక్కటైనట్టు కనిపిస్తోంది. మనస్పర్తలు తొలిగిపోయి వారి సమస్యలకు పరిష్కారం దొరికినట్టు అర్థమవుతోంది. వాస్తవానికి దర్శకుడు పరశురామ్.. సినిమా చేసేందుకు దిల్ రాజు కన్నా ముందు అల్లు అరవింద్ దగ్గర అడ్వాన్స్ తీసుకున్నారు. అంటే ముందుగా అరవింద్ కు సినిమా చేయాలి. కానీ అలా చేయకుండా దిల్ రాజు బ్యానర్ లో విజయ్ తో సినిమా ప్రకటించారు పరశురామ్. ఈ విషయంలో అల్లు అరవింద్ బాగా హర్ట్ అయ్యారు. ప్రెస్ మీట్ పెట్టి మరీ పరశురామ్ దిల్ రాజు విషయాన్ని బయటపెట్టాలని అనుకున్నారు. అది కూడా సరదాగా ముచ్చటించుకుంటూ.. జూనియర్ ఎన్టీఆర్ సొంత బావమరిది (ప్రణతి తమ్ముడు) నార్నే నితిన్ హీరోగా పరిచయం అవుతూ సినిమా అనౌన్స్ చేశారు. ఇది గీతా ఆర్ట్స్ 2 బ్యానర్ లో రూపొందుతోంది. అలాగే ఈ మూవీ ఓపెనింగ్ కూడా గ్రాండ్ గా జరిగింది. ఈ ఓపెనింగ్ వేడుకకు నిర్మాత దిల్ రాజు స్పెషల్ గెస్ట్ గా హాజరయ్యారు. అలా ఒకే చోట కలిసిన వీరిద్దరు.. మళ్లీ కలిసిపోయి ఆనందంగా చేతులు కలుపుకున్నారు. సినిమా అనౌన్స్ మెంట్ కన్నా వీరిద్దరే తమ చర్యలతో ఎక్కువ హాట్ టాపిక్ గా నిలిచారు. ఇక ఇది చూసిన వారంతా షాక్ అవుతున్నారు. మరి ఏం జరిగిందో తెలీదు కానీ ఇద్దరు మాత్రం బాగానే కలిసిపోయారు. దీంతో ఇద్దరి మధ్య ఉన్న మనస్పర్థలు సమస్యలు తొలిగిపోయి ఉంటాయని అంతా అనుకుంటున్నారు.

# మీ జవాన్ లుక్ చూసి నా కొడుకు భయపడ్డాడు..





బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్ ఖాన్ కాంపౌండ్ నుంచి వస్తున్న చిత్రం 'జవాన్'. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. జవాన్ సెప్టెంబర్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ వీడియోలు సినిమాపై హైప్‌ను అమాంతం పెంచేస్తున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా షారుఖ్ ఖాన్ అభిమానులు, నెటిజన్లతో కలిసి #AskSRK సెషన్‌లో పాల్గొన్నాడు. జవాన్‌లో మీ లుక్ చూసి నా కొడుకు చాలా భయపడ్డాడు.. అని ఓ నెటిజన్ షారుఖ్‌కు ట్యాగ్ చేశాడు. దీనికి షారుఖ్ క్షమించండి.. సినిమా భయపడేంతలా ఏమీ ఉండదు. ఎప్పుడైనా అతనికి చూపించొచ్చు.. అని సూచించాడు. జవాన్ పాత్ర కోసం మిమ్మల్ని మీరు ప్రిపేర్ చేసుకునేందుకు సినిమాలేమైనా చూశారా..? అని మరో నెటిజన్ ప్రశ్నించాడు. దీనికి స్పందిస్తూ.. అట్లీ డైరెక్ట్ చేసిన చాలా సినిమాలు చూశా. ప్రపంచం భాష వ్యక్తీకరణను అర్థం చేసుకోవడానికి విజయ్ సార్, అల్లు అర్జున్ జీ, రజినీ సార్, యశ్‌తోపాటు ఇతర స్టార్ హీరోల సినిమాలు చూశా. ఆ తర్వాత నా స్టైల్‌లో జవాన్ రోల్‌కు ప్రిపేర్ అయ్యానని చెప్పాడు. సినిమాకు మీరిచ్చే నిర్వచనమేంటి..? మరో అభిమాని అడుగగా..ప్రజల సంక్షేమం కోసం వారిలో మార్పు తీసుకువస్తూ.. ఎక్కువ మందికి వినోదాన్ని అందించేదే సినిమా.. అని చెప్పాడు బాలీవుడ్ బాద్ షా. వర్క్‌లో తిరిగి జాయిన్ కావాలి. జవాన్ విడుదలకు రెడీ అవుతోంది. #AskSRK కోసం మీ సమయాన్ని వెచ్చించినందుకు ధన్యవాదాలు. ముందుగా వాగ్దానం చేసినట్టుగా ఈ సినిమా పోస్టర్‌ను లాంఛ్ చేస్తున్నా. థియేటర్లలో కలుద్దాం.. అని సెషన్‌ను ముగించాడు షారుఖ్ ఖాన్. జవాన్ ట్రైలర్‌లో షారుక్ ఖాన్ కిల్లింగ్ యాక్టింగ్‌తో ఇరగదీశాడని, ఇంటెన్స్ యాక్షన్ పార్టు, స్టన్నింగ్ విజువల్స్‌తో సాగే ట్రైలర్ 2 నిమిషాల 15 సెకన్లు ఉంటుందని బీటౌన్ మీడియాలో అప్‌డేట్స్ రౌండప్ చేస్తున్న విషయం తెలిసిందే. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తున్న ఈ చిత్రంలో షారుఖ్ ఖాన్ ఈ చిత్రంలో తండ్రి, కొడుకుగా డ్యుయల్ రోల్‌లో కనిపించనున్నాడు. జవాన్‌లో నయనతార ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్‌గా నటించనున్నట్టు సమాచారం. ఈ చిత్రంలో కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి, ప్రియమణి, సన్యా మల్హోత్రా, సునీల్ గ్రోవర్ కీలక పాత్రలలో నటిస్తున్నారు. బాలీవుడ్ భామ దీపికా పదుకొనే అతిథి పాత్రలో మెరవబోతుంది.

# అందుకే పెళ్లి చేసుకోలేదు..



సదా.. ఒకప్పుడు చిత్ర పరిశ్రమలో టాప్ హీరోయిన్. 'జయం' చిత్రంతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తొలి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత తెలుగులో వరుస సినిమాలతో పాటు.. తమిళ్ లోనూ నటించింది. విక్రమ్ తో నటించిన 'అపరిచితుడు' చిత్రం సదాకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. అయితే ఆ చిత్రం తర్వాత సదా నటించిన చిత్రాలేవీ ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. దీంతో క్రమంగా ఇండస్ట్రీలో కనుమరుగైపోయింది. ఇటీవలే సదా సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. బుల్లితెర రియాలిటీ షోలు బీబీ జోడి, నీతోనే డాన్స్ కు సదా జడ్జిగా వ్యవహరిస్తోంది. కాగా, ప్రస్తుతం సదా వయసు 39 సంవత్సరాలు. అయినా ఇప్పటికీ పెళ్లి చేసుకోకుండా సింగిల్ లైఫ్ ను లీడ్ చేస్తోంది. తన తోటి తారలు, స్నేహితులు పెళ్లిళ్లు చేసుకొని పిల్లల్ని కూడా కన్నారు. అయితే సదా మాత్రం సింగిల్ గా ఉండటంతో ఆమె ఎక్కడికెళ్లినా పెళ్లి గురించే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సదా.. తాను ఇంకా పెళ్లి చేసుకోకపోవడానికి గల కారణాలను వెల్లడించింది. పెళ్లి చేసుకుంటే స్వేచ్ఛ కోల్పోతామని తెలిపింది. ఈ రోజుల్లో పెళ్లిళ్లు ఎక్కువ రోజులు నిలబడటం లేదని, అందుకే పెళ్లి చేసుకునే ఆలోచన లేదని చెప్పుకొచ్చింది. 'పెళ్లి చేసుకుంటే స్వేచ్ఛ కోల్పోతాం. నేను ఇప్పుడు చాలా సంతోషంగా ఉన్నాను. నాకు ఇష్టమైన పని చేస్తున్నాను. పెళ్లి చేసుకుంటే ఇవన్నీ ఉంటాయో లేదో నాకు తెలియదు. మనల్ని అర్థం చేసుకునే వ్యక్తులు దొరికితే పర్వాలేదు. లేకపోతే..? ఈ కాలంలో చాలా మంది అంగరంగ వైభవంగా పెళ్లిళ్లు చేసుకుని కొద్దిరోజులకే విడిపోతున్నారు. ఇలా పెళ్లి చేసుకుని విడిపోవడం ఎందుకు..? దానికంటే పెళ్లి చేసుకోకపోవడమే మంచిది కద..!' అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం సదా కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com